కర్నూలు | నంద్యాల
వార్త
1 అక్టోబర్ , 2024 మంగళవారం పేజీలు 4

## ప్రజాసమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టండి : జాయింట్ కలెక్టరు బి నవ్య

**కర్నూలు విద్య, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త:** ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టరు బి నవ్య అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ -పిజిఆర్ఎస్) కార్యక్రమాల ద్వారా ప్రజల నుంచి వినతులను జాయింట్ కలెక్టరు డా.బి.నవ్య స్వీకరించారు. ఈసందర్భంగా జేసి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలని ఏ ఒక్క అర్జీ కూడ బియాండ్ ఎస్ఎల్ఏ వెళ్లకుండా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఏట్ టు వ్యూ (ఇప్పటి వరకు చూడని)ధరఖాస్తులకు సంబంధించి 15 ఉన్నాయని వాటిని అధికారులు ఓపెన్ చేసి సమస్యను పరిశీలించి బియాండ్ఎస్ఎల్ఏ కు వెళ్లకుండా పరిష్కరించాలన్నారు. అదేవిధంగా బియాండ్ ఎస్ఎల్ఏకు వెళ్లకుండా పరిష్కరించాలన్నారు. అదేవిధంగా బియాండ్ ఎస్ఎల్ఏకు సంబంధించి 3 ధరఖాసులు పెండింగ్‌లో ఉన్నాయని వాటిని త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ సంబంధిత అధికారులను అదేశించారు. రీఓపెన్‌కు ధరఖాస్తులకు సంబంధించి 22 ఉన్నాయని ముందు వాటిని సరైన ఎండార్స్మెంట్ ఇచ్చి క్లోజ్ చేయాలన్నారు. సిఎంఓ గ్రీవెన్స్‌లకు సంబంధించి 25 పెండింగ్‌లో ఉన్నాయని వాటిని వీలైనంత త్వరగా పూర్తిచేయాలని అధికారులను జాయింట్ కలెక్టరు అదేశించారు. అదేవిధంగా వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న ఆఫీసు సబార్డినేట్, జూనియర్ అసిస్టెంట్ పోస్టుల వివరాలు డిఆర్వోకు అందజేయాలని జేసి అధికారులను అదేశించారు. సమావేశంలో ఇంచార్జ్ డిఆర్వో చిరంజీవి, జిల్లాస్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రసూతి సేవలకు.. పైసా వసూల్..!

- తుగ్గలి పిహెచ్‌సిలో కాన్పుల కోసం వస్తే కాసులు చెల్లించాల్సిందే..
- సాధారణ ప్రసవానికి రూ.500లు నుండి రూ.1000లు దోపిడీ..

2లో

**తుగ్గలి, సెప్టెంబరు 30, ప్రభాతవార్త**
పేద మహిళలకు ప్రసూతి సేవలు అందించేందుకు ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని వసతులు కల్పించి సేవలు అందిస్తున్నా..రాత్రి సమయంలో కొందరు సిబ్బంది వైద్యాధికారికి తెలియకుండ చేతివాటం ప్రదర్శిస్తూ పైసా వసూల్‌కు పాల్పడుతున్నారు. అమాయక ప్రజల నుండి బలవంతంగా డబ్బులు దండుకుంటున్నారు. మండల కేంద్రమైన తుగ్గలిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ఈ వసూళ్ల పర్వంపై బాధితులు ఆవేదన చెందుతున్నారు. ఇటీవల పెండేకల్ గ్రామానికి చెందిన ఒక మహిళ ప్రసూతి నిమిత్తం రాత్రి సమయంలో తుగ్గలిలోని పిహెచ్‌సికి రావడం జరిగింది. అయితే ఆ మహిళకు విధుల్లోనున్న ఒక స్టాఫ్ నర్స్ కాన్పు చేసినట్లు కాన్పు చేసినట్లు తెలుస్తోంది. రాత్రి వేళ కాన్పు సమయంలో విధుల్లో లేని ఫార్మసిస్టు కాన్పుల వార్డులోకి వెళ్లడం జరిగిందని అయితే ఫార్మసిస్టును రాత్రి వేళలో కాన్పు చేస్తున్న సమయంలో వార్డులోకి ఎందుకు వెళ్లావని మీరేమైనా స్టాఫ్ నర్సునా..లేక డాక్టరా..అని ప్రసూతి మహిళ బంధువు అయనను ప్రశ్నించినట్లు తెలుస్తోంది. అయితే తాను పార్మాసిస్టును అని స్టాఫ్ నర్సుకు హెల్ప్ చేసేందుకు వెళ్లానని జవాబు ఇచ్చారని అయితే ఆగ్రహించిన వారు...



## సమగ్రాభివృద్ధికి.. పటిష్ట ప్రణాళిక..!

- రహదారుల విస్తరణలు వేగవంతం చేయండి
- తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి
- నగరపాలక అధికారులతో మంత్రి టీజీ భరత్ సమీక్ష



**కర్నూలు హాస్పిటల్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త:** నగరాభివృద్ధికి అన్నిశాఖల సమన్వయంతో పటిష్టమైన ప్రణాళికను రూపొందించుకొని ముందుకెళ్తామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య, ఫుడ్‌ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. సోమవారం స్థానిక రాష్ట్ర ప్రభుత్వ అతిథిగృహంలో నగరపాలక అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ముందుగా గతంలో నిర్వహించిన రెండు సమీక్షల నిర్ణయాలపై ఆరాతీశారు. నగరంలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం తప్పనిసరిగా చూపాలని అందుకు సంబంధించి అవసరమైన చర్యలు తీసుకోవాలని అదేశించారు. రాత్రి సమయాల్లో కాకుండా పగటిపూట తాగునీరు సరఫరా చేసేందుకు సాధ్యమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్ఎస్ ట్యాంకు వద్ద పంపింగ్ సామార్థ్యం పెంచాలని, ప్రతి ఇంటికి కుళాయి కనెక్షన్ ఇవ్వాలన్నారు. బుధవార పేటలో పార్కు ఏర్పాటు చేయాలని, కెఇ మాదన్న నగర్ పాత డంపింగ్ యార్డు వద్ద గ్రీనరీ పెంపునకు చర్యలు తీసుకోవాలన్నారు. జగన్నాథ టిడ్కో వద్ద అంగన్‌వాడీ కేంద్రం, అర్బన్ హెల్త్ సెంటర్, పాఠశాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అదేశించారు. ఆర్టీసి బస్సులు తిప్పెందుకు ఆర్ఎంతో మాట్లాడాలన్నారు. నగరంలో అక్రమణలు తొలగించాలని అదేశించారు. అంబేద కర్ విగ్రహం నుండి, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి రాధాకృష్ణ టాకీస్ మీదుగా ఒకటవ పట్టణ పోలీస్‌స్టేషన్ వరకు రోడ్డు విస్తరణలకు చర్యలు తీసుకోవాలని అదేశించారు. తెలుగు తల్లికూడలి నిరా ్మణ పనులు త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. సంకల్‌బాగ్, రాజ్‌విహార్, ఎల్లమ్మ టెంపుల్ నుండి ఓల్డ్ టౌన్ వరకు బండు రహదారుల నిరా ్మణాలకు చర్యలు తీసుకోవాలన్నారు. బిర్లా కాంపౌండ్ అండర్ రైల్వేబ్రిడ్జి కింద మురుగునీరు నిల్వలేకుండా పరిష్కారం చూపాలన్నారు. వీధి కుక్కల బెడద తగ్గించాలని, కొత్త ఏజెన్సీకి బాధ్యతలు అప్పగించాలని అదేశించారు. పారిశుద్ధ్యం మరింత మెరుగుపరచాలని, సిబ్బంది సంఖ్య పెంచుకోవాలన్నారు. పరిశుభ్ర యంత్రాలను కూడ సిద్ధం చేసుకోవాలని, నూతన పబ్లిక్ టాయిలెట్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ప్రస్తుతం ఉన్నవాటిని సక్రమంగా నిర్వహించేలా చూడాలన్నారు. తాత్కాలిక పారిశుద్ధ్య కార్మికుల పనితీరు హాజరుపై ఆరాతీశారు. కార్యక్రమంలో కమిషనర్ రవీంద్రబాబు, అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ, ఆరోగ్యధికారి విశే ్వశ్వర్‌రెడ్డి, ఎస్ఈజి రాజశేఖర్, సిటిప్లానర్ ప్రదీప్ కుమార్, ఎంఈ సత్యనారాయణ, ఆర్ఓలు ఇజ్రాయేల్, జునైద్, మేనేజర్ చిన్నరాముడు తదితరులు పాల్గొన్నారు.

## పింఛనుల పంపిణీపై.. జాగ్రత్తలు తీసుకోండి

: ఉపాధ్యాయ అర్హత పరీక్షలను పకడ్బందీగా నిర్వహించండి



**నంద్యాల, సెప్టెంబరు 30, ప్రభాతవార్తప్రతినిధి**
ఎన్టీఆర్ భరోసా పించన్ పథకము కింద పింఛనుల పంపిణీపై అత్యంత జాగ్రత్తలు తీసుకోవడముతో పాటు పించన్‌దారులందరికీ మంగళవారము సాయంత్రములోగా అందించి వందశాతము పూర్తి చేయాలని జిల్లా కలెక్టరు రాజకుమారి అధికారులకు అదేశాలు జారీ చేశారు.సోమవారము కలెక్టరేట్ సెంటనరీ హాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదికల కార్యక్రమంలో బాగంగా ఎన్టీఆర్ భరోసా పించన్ పంపిణీ ఉపాధ్యాయ అర్హత పరీక్ష స్వర్ణాంద్రా 2047 ఫ్రీ హోల్డ్ భూముల పరిశీలన తదితర అంవాలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. జాయింట్ కలెక్టరు విష్ణుచరణ్ డిఆర్ఓ పద్మజ, స్పెషల డిప్యూటి కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పింఛనుపథకము కింద జిల్లాలో 2.18 లక్షల మందికి 92 కట్లో రూపాయలు పంపినీ చేయాల్సి ఉందని ఇందుకుసంబందించి నగదును డ్రా చేసుకుని మంగలవారం ఉదయం 6 గంటల నుండే అబ్దిదారులకు పంపినీ చేసేందుకు సిద్దంగా ఉండాలన్నారు సాద్యమైనంతవరకు అదే రోజు సాయంత్రంలోగా 100శాతము పంఇపిణీ పూర్తి య్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు అదేశాలు జారీ చేశారు. నగదు పంపినీ విషయములో అత్యంత జాగ్రత్తలు తీసుకోవడము తో పాటు ఎలాంటి నిర్లక్ష్యదోరణిని..

2లో

## పర్యావరణ సమతుల్యం దెబ్బతినడం వల్ల అనేక సమస్యలు వస్తున్నాయి-ఎమ్మెల్యే గౌరు చరితా



**కర్నూలు విద్య, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త:** సిసేబ్రెటర్ ఫౌండేషన్ వారు ప్రాథమిక పాఠశాల విద్యారు ్థల్లో పర్యావరణం పట్ల అవగాహన కల్పించేందుకు హరీన్ నగర్‌లోని ప్రాథమిక పాఠశాల ఉర్దు పాఠశాల విద్యార్థులకు పర్యావరణంపై అవగాహన పెంపొందించే చిత్రాలతో కూడిన పెయింటింగ్ బుక్స్ మరియు క్రెయాన్స్ పంపిణి చేయడం జరిగింది. కార్య క్రమానికి పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయి విద్యార్థులకు పుస్తకాలు మరియు క్రెయాన్స్ పంపిణి చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యం దెబ్బతినడం వల్ల అనేక సమస్యలు వస్తున్నాయని అకాల వర్షాలు, అనావృష్టి పరిస్థితులు తలెత్తుతున్నాయని, అదేవిధంగా ప్లాస్టిక్ యధేచ్ఛగా వాడడం వల్ల అనేక సమస్యలు తలెత్తుతున్నాయని ప్లాస్టిక్ వ్యర్థాలు కరగడానికి 450 సంవత్సరాలు పడుతుందని విద్యార్థులకు వివరించారు. ఈకార్యక్రమానికి సీసే బ్రెటర్ ఫౌండేషన్ తరుపున రఘునాథ్ హాజరుకావడం జరిగింది. ఈకార్యక్రమానికి 29వ వార్డు ఇంచార్జ్ ఎస్‌కె శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, కాలనీ వాసులు, పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ నిషేధం ఎక్కడా ..!

: ప్రతి షాఫ్‌లో ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల విక్రయాలు
: నియంత్రించాల్సిన అధికారులు కనిపించడం లేదు
: పర్యావరణంకు పొంచిఉన్న ప్రమాదం
: టన్నుల కొద్ది ఉపందుకున్న క్యారీ బ్యాగుల విక్రయాలు



**ఆత్మకూరు, సెప్టెంబర్30, ప్రభాతవార్త:**
పర్యావరణం పరిశుభ్రత అంటూ ప్రజలో నిత్యం అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నప్పటికి ప్రమాదం మరో వైపు ముంచు కొస్తున్న తీరుపై అధికార యంత్రాంగం ఎందుకు స్పందించడం లేదని పలువురు ప్రజలు వాపోతున్నారు. ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల నియంత్రణ పై ఎక్కడా చూసిన ఎద్దేచ్ఛగా వ్యాపారాలు కొనసాగిస్తూ జోబులు నింపుకుంటున్న అక్రమార్కులపై ఎందుకు మున్సిపల్ అధికారులు నియంత్రించ లేకపోతున్నారనే విమర్శలు అధికంగా వినిపిస్తు న్నాయి. ఒకవైపు ప్లాస్టిక్ బూతం మరో వైపు రోగాల బూతం ప్రజలను పట్టిపీడిస్తుందని చెప్పవచ్చు. ప్రస్తుతం ఆత్మకూరు మున్సిపాలిటి పరిధిలో 24వార్డులలో రోడ్లపై ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల చెత్త అధికంగా దర్శనం ఇస్తుంది. నోరులేని మూగజీవలు ఇతర పశువులు కవరులలో పారవేసే వ్యర్థలను తీని మృత్య వాత పడుతున్నాయి. పట్టణంలో టన్నుల కొద్ది ప్లాస్టిక్ కవరుల వ్యాపారుల కొనసాగిస్తున్న అధికార యంత్రాంగం స్పందించడం లేదు. ఎటూ చూసిన ప్రతి షాప్‌లో ప్లాస్టిక్ క్యారీ బ్యాగులను ఇవ్వడం జరుగుతుంది. ఈ ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు ఎక్కడైన అగ్ని ప్రమాదం జరిగితే ఆ ప్రమాదంలో వచ్చే దుర్వాసనతో క్యాన్సర్ వ్యాదితో పాటు ఇతర వ్యాదులు సోకే ప్రమాదం అధికంగా ఉందని చెప్పవచ్చు. ఇలాంటి ప్రమాదం ఉన్న ప్లాస్టిక్ నియంత్రణపై అధికార యంత్రాంగం ప్రత్యేక చొరవ తీసుకోవాల్సి ఉంది. అయితే నామకవాస్తిగా దాడులు చేసి చేతులు దులుపుకుంటున్నారనే విమర్శలు అధికంగా వినిపిస్తు న్నాయి. పర్యావరణం కాపాడుకోవాల్సిన బాధ్యత మన చేతులో ఉన్నప్పటికి అని తెలసిన మనమే ప్లాస్టిక్ నియంత్రణ పై చర్యలు తీసుకోవడం లేదని చెప్పవచ్చు. ఇప్పటికైన ప్లాస్టిక్




బూతాని నియంత్రించే విదంగా పలు షాప్‌లను తనీఖీలు చేసి ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల నియం త్రణకు చొరవ తీసుకోవాలని పర్యావరణ ప్రేమికులు వాపోతున్నారు.
ఆత్మకూరు మున్సిపాలిటిలో ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల నియంత్రణపై ప్రత్యేక చొరవ తీసుకుంటాం...
ఆత్మకూరు మున్సిపాలిటిలో ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల నియంత్రణ చేపట్టేందుకు మున్సిపల్ అధికార యంత్రాంగం ప్రత్యేక చొరవ తీసుకోవడం జరుగుతుందని ఆత్మకూరు పురపాలక సంఘం కమీషనర్ రమేష్‌బాబు ప్రభాతవార్తతో తెలిపారు. పట్టణంలో వ్యాపార దుఖాణాలతో పాటు ఇతర దుఖాణాలలో విక్రయాలు జరిపితే మున్సిపల్ యాక్టు క్రింద చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. అధికంగా ప్లాస్టిక్ క్యారీ బ్యాగులను నిల్వ ఉంచితే అలాంటివారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్లాస్టిక్ వ్యాపారాలను నిషేదించే విదంగా మున్సిపల్ అధికార యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించి పర్యావరణంను కాపాడుకునే విదంగా అధికార యంత్రాంగం పనిచేస్తుందని అన్నారు.



## కౌన్సిల్‌లో.. వైకాపా వర్సెస్ ఎమ్మెల్యే..!

- వైసిపి కౌన్సిలర్లు నా గొంతు నొక్కుతారన్న ఎమ్మెల్యే
- దళితులకు,మైనార్టీలకు అవమానము అన్న వైస్ చైర్మన్
- నేను ఎమ్మెల్యేగా ఉన్నంతవరకు 60పార్టీ ఆటలు సాగవు



**ఆదోని, సెప్టెంబరు 30, ప్రభాతవార్త**
కౌన్సిల్ సమావేశంలో కౌన్సిలర్లు వర్సెస్ ఎమ్మెల్యే పార్థసారథి ఇలా మధ్య కౌన్సిల్ సమావేశం సోమవారం జరిగింది. కొందరు కౌన్సిలర్లు రెండు వర్గాలుగా విడిపోయి కొందరు వైకాపా వైపు మరికొందరు కూటమి వైపు అన్నవిధంగా కౌన్సిల్ సమావేశం జరిగింది. కౌన్సిల్ సమావేశంలో వైస్ చైర్మన్‌లకు అవమానం జరిగిందని వైస్ చైర్మన్ నరసింహులు అన్నారు. ఇంతకుముందు జరిగిన కౌన్సిల్ సమావేశాలలో వైస్ చైర్మన్‌లకు సెపరేట్‌గా కుర్చీలు వేసే వారని కానీ ఈ కౌన్సిల్ సమావేశంలో మాత్రం వేయలేదని ఇప్పుడెందుకు పద్ధతులు మార్చారని చైర్మన్ శాంతమ్మను వైస్ చైర్మన్లు,కౌన్సిలర్లు నిలదీశారు. పోడియం ముందు కింద కూర్చొని నిరసన తెలిపారు. నేను కుర్చీలు ఏర్పాటు చేయమని అధికారులను ఆదేశించానని మున్సిపల్ చైర్మన్ శాంతమ్మ అన్నారు. అంతలోపే కౌన్సిలర్లు వచ్చారని దీంతో కుర్చీలు వేయడానికి సమయం దొరకలేదని ఇకమీదట ఇలా జరుగకుండ చూసుకుంటానని హామీ ఇవ్వడంతో వైస్ చైర్మన్లు,కౌన్సిలర్లు తమకు కేటాయించిన కుర్చీలలో కూర్చున్నారు. అనంతరం కౌన్సిల్ సమావేశం ప్రారంభమైంది. ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి,ఎమ్మెల్సీ మధుసూదన్‌లు హాజరయ్యారు. కౌన్సిల్ సమావేశంలో పెట్టిన అజెండాను అధికారులు చదివి వినిపించారు. 36వ వార్డు కౌన్సిలర్ సందీప్‌రెడ్డి మాట్లాడుతూ గత కౌన్సిల్ సమావేశంలో డిపిఆర్ ప్రతిపాదన 1.55వేయడంతో కౌన్సిల్‌లో పెండింగ్ వేయడంతో నేడు జరిగిన కౌన్సిల్‌లో 2.5శాతానికి వేయగా ప్రస్తుతం 2.0వేయడంతో మున్సిపాలిటీకి లక్షల్లో లాభం మిగిల్చామని అన్నారు. రైతు బజార్‌లో రూ.4కోట్ల వ్యయంతో 33మంది వ్యాపారస్తుల కోసం కాంప్లెక్స్ నిర్మాణం ఆగిపోయిందని దీంతో వ్యాపారస్తులు బాధపడుతున్నారని ఆ కాంప్లెక్స్‌ను త్వరగా ముగించి వ్యాపారస్తులకు ఇవ్వాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ చేపట్టిన కాంప్లెక్స్ నిర్మాణంలో నాసిరకం పనులు జరిగాయని అలా చేసిన పనికి బిల్లు చెల్లిస్తే మళ్లీ బాగుండదని కొందరు తమకు ఫిర్యాదు చేశారని ఈ కాంట్రాక్టర్ వైసిపి మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి కుడి భుజమని ఆయనకు పనులు చేసే బిల్లులు రావేమో అని అనుమానం పడుతున్నారని కాకపోతే నాణ్యతతో నిర్మిస్తే మేము బిల్లులు కచ్చితంగా చేయిస్తామని ఎమ్మెల్యే అన్నారు. ఐదోవార్డు కౌన్సిలర్ రఘునాథ్‌రెడ్డి మాట్లాడుతూ ఏ కాంట్రాక్ట్ అయినా అధికారులు,నాయకులతో మాట్లాడవచ్చని దీన్నే ఎమ్మెల్యే పార్థసారథి వైసిపి ఎమ్మెల్యే కుడిభుజం అనడం సరికాదని ఆ నిర్మాణం పనులు పూర్తి చేసి..

2లో

## బైరెడ్డిని కలిసిన.. పైపాలెం గ్రామస్తులు

- హామీ ఇచ్చిన బైరెడ్డి



**మిడుతూరు, సెప్టెంబర్30, ప్రభాతవార్త;** మండలంలోని పైపాలెంగ్రామానికి చెందిన పలువురు టీడీపీ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డిని కలిసి సోలార్ నిర్మాణం పనుల ప్రారంభంపై వినతి పత్రం అందజేశారు. గ్రామ పరిధిలో తమకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఒక ప్రయివేట్ కంపెనీ సోలార్ విద్యుత్ ప్లాంట్ కోసం పనులు ప్రారంభించిందని, దీనివల్ల మా గ్రామ ప్రజలు రైతులు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందని గ్రామస్తులు బైరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఈ నిర్మాణం చేపడితే గట్టు ప్రాంతంలో గొర్రెలకు, పశువులకు మేత కరువవుతుందని, ఇందువల్ల మూగజీవాలు ఇతర ప్రాంతాలకు వెళ్లలేని పరిస్థితి ఉంటుందన్నారు. అంతేగాకుండా గట్టు ప్రాంతంలో అపార ఖనిజ సంపద ఉందని, మరోవైపు సోలార్ నిర్మాణం చేపడితే పెద్ద విద్యుత్ స్తంభాలు ఏర్పడిభవిష్యత్‌లో గ్రామ పరివాహక ప్రాంతం అంతా విద్యుత్ తీగల మాయమై పోతుందని, పొలాలను కొనేవారు ఎవరూ ఉండరని వారు చెప్పారు. ఏదేమైనా గ్రామ అభివృద్ధికి సహకరించేవిధంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు బైరెడ్డిని కోరారు. ఈ సందర్భంగా బైరెడ్డి మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి తొలి ప్రాధాన్యత ఉంటుందని, గ్రామం నష్టపోయే ఎలాంటి చర్యలు తీసుకోకుండా కంపెనీ వారితో మాట్లాడి గ్రామానికి న్యాయం చేస్తామని బైరెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రామలింగేశ్వరరెడ్డి, సర్పంచ్ రామ చంద్రుడు, మాజీ సర్పంచ్‌మర్రి ఓబులేష్, నాగేశ్వరరావు, శేఖర్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఈ పసికందు చేసిన.. పాపమేమిటి?



**నంద్యాల. సెప్టెంబరు 30, ప్రభాతవార్తప్రతినిధి**
కన్న తల్లి వడిలో అల్లారు ముద్దుగా పరుండి ఆమె అందించే చనుపాలు సేవిస్తు ఉండాల్సిన నెల పసిక oదు ఏకంగా చిన్న చెరువులో శవమై తేలియాడు తుంది ఎవరు చేసిన పాపమో గాని ఈ పసికందుకు శాపమైంది.దేవుడా నన్ను ఈ భూమి మీదకు ఎందుకు పంపావయ్యా అంటు ఆ పసికందు సృష్టి కర్తనే ప్రశ్నిస్తుంది. ఎవరి సరదాలు తీర్చడానికి నన్ను సృష్టించి ఈ పాప లోకానికి పంపావయ్యా, వారు చేసిన పాపాకార్యాలకు నన్ను బలిపశువుగా చేశావయ్యా అయిన మంచిదే తొందరిగా నన్ను తిరిగి నీ చెంతకు చేర్చుకున్నావాయ్యా,అందుకే మీకు కోటి దనద్య వాదలు అంటు ఆ పసి కందు అంటున్నట్లు ఉంది.

## కార్యకర్తలకు అన్యాయం జరిగితే.. సహించేది లేదు..

- కార్యకర్తల కోసం ఏ పోరాటానికైనా..ఏ త్యాగానికైనా సిద్ధం..: మాజీ ఎమ్మెల్యే,టిడిపి ఇంచార్జ్

**ఆదోని, సెప్టెంబరు 30, ప్రభాతవార్త**
కార్యకర్తలకు అన్యాయం జరిగితే సహించేది లేదని కార్యకర్తల కోసం ఏ పోరాటానికైనా..ఏ త్యాగానికైనా సిద్ధం అని మాజీ ఎమ్మెల్యే,టిడిపి ఇంచార్జ్ మీనాక్షినాయుడు అన్నారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు సోమవారం స్థానిక తెదేపా కార్యాలయంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. నాయకులు, కార్యకర్తలు, క్లస్టర్లు,యూనిట్ సభ్యులు, భూత్ కన్వీనర్లతో మీటింగ్‌లో సభ్యత్వ నమోదు కార్యక్రమంపై చర్చించారు. ముందుగా ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈసందర్భంగా మీనాక్షి నాయుడు మాట్లాడుతూ ఆదోని నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ కుటుంబసభ్యులందరు సభ్యత్వ నమోదు చేసుకుని నియోజకవర్గంలో పెద్దఎత్తున సభ్యత్వ నమోదు కొరకు



పట్టణ,గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు అన్ని విధాలుగా కార్యక్రమాలు చేస్తూ అందరికి అండగా ఉంటూ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్లాలని గత 40ఏళ్లగా ఆదోని నియోజకవర్గంలో పార్టీ కార్యకర్తలు, నాయకులు పార్టీ కోసం ఎన్నో త్యాగాలు చేశారని పార్టీ గెలుపు కోసం ఎంతో కృషి చేస్తారని అలాంటి నాయకులు, కార్యకర్తల సంక్షేమం మరియు ఆర్థికంగా ఎదుగుదల మరియు అందరికి న్యాయం జరిగే వరకు నేను పోరాడుతానని పార్టీ నాయకులు,కార్యకర్తలకు న్యాయం జరుగకపోతే నాకు ఎలాంటి పదవులు వద్దని నాయకులు,కార్యకర్తలనుద్దేశించి ప్రసంగించారు. పార్టీ కోసం ఎన్నో త్యాగాలు చేసిన నేను అవసరమైతే సామాన్య కార్యకర్తగా నేను ఉన్నంత వరకు పార్టీకి సేవ చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు, తెదేపా యువ నాయకులు భూపాల్‌చౌదరి,బుద్దారెడ్డి,యువ నాయకులు మారుతినాయుడు, రంగన్న, రామస్వామి, బసవరాజు, ఉమ్మిసలీం, శ్రీకాంత్‌రెడ్డి,దేవేంద్రప్ప,అప్సర్‌భాషా,తిమ్మప్ప,మురళీ,మాజీ కౌన్సిలర్ రంగన్న,శివప్ప, రామకృష్ణ, శ్రీనివాసచారి, లక్ష్మీనారాయణ,వెంకటేష్ చౌదరి,రవి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అర్ధరాత్రి దారుణహత్య..!

- నిందితుడు పోలీసు స్టేషన్‌లో లొంగుబాటు

**నంద్యాల, సెప్టెంబరు 30, ప్రభాతవార్తప్రతినిధి**
నంద్యాల పట్టణంలో అదివారము అర్ధరాత్రి దారుణహత్య జరగింది. హత్య చేసిన నిందితుడు రాత్రే ఒకటవ పోలీసు స్టేషన్‌లో లొంగి పోయాడు. వివరాలోకి వెళ్లితే నంద్యాల పట్టణంలోని గుడిపాటి గడ్డలోని ఉప్పరిపేట నివాసి మనోహర్ హత్యకు గురి అయ్యాడు, అదివారము అర్ధరాత్రి ఈ హత్య జరిగింది.దారుణంగ ఖకొట్టి కత్తిఓ నరికి హత్య చేశారు.అయితే ఈ హత్య తానే చేశానని దుర్గాప్రసాదుఅనే వ్యక్తి ఒకటవ పట్టణ పోలీసు స్టేషన్‌లో అర్ధరాత్రే లొంగి పోయినట్లు సమాచారము.ఈ హత్యకు గల కారణం వివాహేతర సంబందఎమేనని సమాచారము. పూర్తి వివరాలు పోలీసుల విచారణలో తేలనున్నాయి.



## పింఛనుల పంపిణీపై..జాగ్రత్తలు తీసుకోండి

**(మొదటి పేజీ తరువాయి ) :** ప్రదర్శించకూడదన్నారు. పింఛను పంఇపిణీ సంబందించి లబ్ధిదారులు మరణించిన వలసలు వెళ్లినా సంబందిత లబ్దిదారుల మొత్తాలను గత మూడు నెలల నుంచి తిరిగి జమ చేయలేదిన ఇందుకు సంబందించిన ఫైల్నుఉ తనకు పంపివలసిందిగా డిర్డిఓ పిడిని కలెక్టరు అదేశించారు. జిల్లాలో 8800 మంది ఉపాధ్యాయ అర్హత పరీక్షలకు హజరు అవుతున్న నేపద్యములో ఈ నెల 3 నుండి 21 వరకు జరిగే అన్‌లైన పరీక్షలను పగడ్బందీగా నిర్వమించేందుకు ప్రత్యేక చర్యలు తీసకొని విజయవంతము చేయాలని అర్డిఓ, డిఈఓలఅను కలెక్టరు అదేశించారు అర్జీయం ఇంజనీరింగు కాలేజి శాంతిరాం ఇంజనీరింగు కాలేజిల ఎస్వీఅర్ ఇంజనీరింగు కాలేజిలల్లో నిర్వహించే టెట్ అన్‌లైన్ పరీక్షలల్లో అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా వైద్య మంచినీటి తదితలర మౌలిక వసతులు ఏర్పాట్లు చేయాలన్నారు. నిరుద్యోగ యువతి యువకులు చాలా రోజుల నుండి ఉపాద్యాయ అర్హత పరీక్షలకు హాజరు అవుతున్న నేపద్యములో ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా అర్టిసీ బస్సుల ఏర్పాటు నిరంతర విద్యుత సరఫరా పోలీసు బందోబసు ఠత వైద్యశిబిరాలు తదితర ఏర్పాట్లు చేయాలని సంబందిత అదికారులను కలెక్టరు అదేశించారు. స్వర్ణాంద్రా 2047 ప్రణాళికకు రూపకల్పనకు క్యూఅర్‌కోడ్ స్కాన్ ద్వారా ప్రజల అబిప్రయాల పేకరణ వేగవంతముగా పూర్తి చేయాలన్నారు. అదికారులందరూ ప్రత్యూక శ్రద్ధ పెట్టి అందరిచేత చేయించాలన్నారు. ఇందుకు సంబందించి జిల్లాలకు ర్యాకింగ్ ప్రతిఇస్తున్నందున ప్రతి ఒక్కరు బాద్యత తీసుకోవాలన్నారు. జిల్లాను చెత్త రహిత జిల్లాగా మార్చేందుకు పంచాయతీ మున్సుపల సంబందిత శాఖలు పారిశుద్య సిబ్బందితో చిత్తశుద్దితో పనులు చేయించేలా చర్యలు తీసుకోవాలన్నారు. తాను పర్యటించే ప్రదేశాలల్లో రోడ్లకు ఇరువైపులా చెత్త కనబడరాదన్నారు స్వచ్చతా హీ సేవా కార్యక్రమంలో బాంగా పరిశుబ్రం చేస్తున్న కార్యక్రమాలు ఫోటోలకే పరిమితము కాకుండా క్షుత్రస్థాయిలో కార్యాచరనుండాలని అమె అదికారులకు సూచి ంచారు. పెండింగులో ఉన్న ఓటర్ల జాబితా సవరణను వెంటనే పూర్తి చేయాలని విఅర్ఓ,ఏఈఅర్వోను కలెక్టరు అదేశించారు.

## ప్రసూతి సేవలకు.. పైసా వసూల్..!

**(మొదటి పేజీ తరువాయి ) :** పార్మసిస్టుకు డెలివరీ రూంలో ఏం పని అంటూ కాసేపు ఆయనతో వాగ్వివాదానికి దిగినట్లు తెలిపారు. మహిళ ప్రసూవానంతరం వారి వద్ద నుంచి స్టాఫ్ నర్సు,పార్మసిస్టులు రూ.2వేలును వసూలు చేసినట్లు తెలుపుతున్నారు. ఆసుపత్రిలో పుట్టిన పిల్లల డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికేట్ కావాలన్నా వారి నుండి రూ.500లుతో దోపిడీకి పాల్పడుతున్నట్లు తెలుస్తోంది. అంతటితో ఆగకుండ రాత్రి వేళలో ఒక స్టాఫ్ నర్స్,పార్మసిస్టులు ప్రతి పనికి ఒక రేటును నిర్ణయించి అమాయక ప్రజల నుంచి అడ్డగోలుగా దోస్తున్నారని పలువురు వాపోతున్నారు. ఎవరైనా డబ్బులు ఎందుకు ఇవ్వాలని ఎదురు ప్రశ్నిస్తే..?ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి అని రాత్రి వేళలో వైద్యం అందించడం లేదా..ప్రైవేటు ఆసుపత్రులలో వేలకు వేలు చెల్లిస్తారు కదా..ఇక్కడ వెయ్యి,రెండు వేలు ఇచ్చేందుకు కూడా ఇబ్బంది అవుతుందా..అని ఎద్దేవ చేస్తున్నట్లు బాధితులు తెలుపుతున్నారు. ఇలాంటి వారి వల్ల ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులకు కూడా భయపడాల్సి వస్తుందని పలువురు వాపోతున్నారు. చాలామంది గర్భిణులు,రోగులు పైఅధికారులకు ఎందుకులే ఫిర్యాదు చేయడం అని బావిస్తుండడంతో వీరు ఆడిందే ఆట..పాడిందే పాటగా..ఇక్కడ పరిస్థితి తయారైంది. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి కాన్పులకు,డేట్‌ఆఫ్‌బర్త్ సర్టిఫికేట్లకు డబ్బుల వసూళ్లకు పాల్పడుతున్న వారిని విచారించి కఠిన చర్యలు తీసుకోవాలని బాధితులు వేడుకుంటున్నారు. ఈవిషయమై వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్‌కుమార్‌ను వివరణ కోరగా రాత్రి వేళలో వసూళ్లకు పాల్పడుతున్నారన్న విషయం తన దృష్టికి రాలేదన్నారు. కాకపోతే ప్రసూతి సేవల విషయంలో డబ్బులు అడిగిన వారిపై బాధితుల నుంచి ఎలాంటి ఫిర్యాదు అందలేదని బాధితుల నుంచి ఫిర్యాదు అందితే వసూళ్లకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. డేట్‌ఆఫ్‌బర్త్ సర్టిఫికేట్లకు ఎవరికి డబ్బులు ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు.

## కౌన్సిల్‌లో వైకాపా వర్సెస్ ఎమ్మెల్యే..!

**(మొదటి పేజీ తరువాయి ) :** ఆ వ్యాపారస్తులకు షాపులను అందిస్తే ఆ వ్యాపారస్తులు వ్యాపారం చేసుకుంటారని అన్నారు. సందీప్‌రెడ్డి మాట్లాడుతూ నాణ్యత లేదని అంటున్నారు క్వాలిటీ అధికారులను ఆదేశించి త్వరగా ఆ కాంప్లెక్స్‌ను నిర్మిస్తే బాగుంటుందని వ్యాపారస్తులు కూడా సంతోషపడతారని అనా ్నరు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆదోని పట్టణ ప్రజాధనం వృధాకాకుండ నాణ్యత లేకుండ పనులను నిర్మాణాలు చేస్తే నేను సహించేది లేదని ఆదోని పట్టణానికి నేను వాచ్‌మెన్‌గా పనిచేసి ప్రజాధనాన్ని వృధాకాకుండ చూస్తానని నాణ్యత లేకుండా నిర్మిస్తే అధికార పార్టీ అయినా ప్రతిపక్ష పార్టీ అయినా సహకరించేది లేదన్నారు.రైతుబజార్‌లో నిర్మించే కాంప్లెక్స్ నిర్మాణం అజెండాలో చేర్చి ఆమోదించాలని మాజీ ఎమ్మెల్యే ఒత్తిడి తెస్తున్నారని ఇలాంటివి సహకరించేది లేదని అలాగే అన్నాక్యాంటీన్‌లలో నాసిరకం పనులు జరిగాయని అన్నక్యాంటీన్లపై వైసిపి కౌన్సిలర్లు ఎందుకు నోరుమెదపడం లేదని ఇప్పుడు కూడా 60-40ఇక్కడ నడుస్తుందని అన్నారు. వైస్ చైర్మన్ నరసింహులు జోక్యం చేసుకుని కాంట్రాక్టర్ రాజేంద్రప్రసాద్ నిర్మిస్తున్న కాంప్లెక్స్‌లో నాసిరకం ఉన్నదనడం రాజకీయం కాదా..అన్నారు. పట్టణంలో నేను ఎమ్మెల్యేగా ఉన్నంతవరకు ఈ 60-40సాగనివ్వనని అన్నారు. వైస్ చైర్మన్ నరసింహులు అజెండా ఆమోదం విషయం చైర్మన్,వైస్ చైర్మన్,కౌన్సిలర్లకు సంబంధించిన విషయమని అన్నారు. ఇందుకు ఎమ్మెల్యే మాట్లాడుతూ కోఆప్షన్‌సభ్యుడిగా నేను మాట్లాడవచ్చని కానీ వైసిపి కౌన్సిలర్లు ఎమ్మెల్యే గొంతు నొక్కేందుకు ప్రయత్నిస్తున్నారని అన్నారు. నేడు జరిగిన కౌన్సిల్ సమావేశంలో 35అజెండాలను చేర్చగా అందులో 29అజెండాలకు ఆమోదం తెలపడం జరిగిందని 6 అజెండాలను పెండింగ్‌లో పెట్టడం జరిగిందన్నారు.

## రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి

**బనగానపల్లె, సెప్టెంబర్30, ప్రభాతవార్త:** ఏపీటీఎఫ్ ఆవిర్భవించి 80 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అక్టోబర్ 6,7,8 తేదీల్లో విజయనగరంలో జరిగే ఒక్ జూబ్లీవేడుకలు మరియు 20వ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక మహాసభలను విజయవంతం చేయాలని ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు బి.మాధవస్వామి ఉపాధ్యాయులను సోమవారం కోరారు. బనగానపల్లె పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు భోజన విరామ సమయంలో ఏపీటీఎఫ్ నాయకులతో కలిసి రాష్ట్ర మహాసభల గోడపత్రికలను(వాల్‌పోస్టర్లను) ఆవిష్కరించారు. అనంతరం మాధవస్వామి మాట్లాడుతూ రాష్ట్ర మహాసభలను విజయనగరంలోని పూల్‌బాగ్ రోడ్డులో ఉన్న జై కన్వెన్షన్ మార్పు బాలకృష్ణమ్మ ప్రాంగణంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మహాసభల్లో రాష్ట్ర మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులు, శాసన మండలి సభ్యులు, విద్యావేత్తలు, మేధావులు పాల్గొంటారని ఆయన చెప్పారు. ఈ సభల్లో విద్యాప్రగతి, ఉపాధ్యాయ సంక్షేమం, సమాజశ్రేయస్సు, మహిళా సాధికారత పై సదస్సు, పింఛన్లు, నూతన జాతీయ విద్యావిధానం 2020 కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యపై అనుసరిస్తున్న విధానాల పై చర్చించి తీర్మానాలు చేసి ప్రభుత్వానికి పంపడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రాథమిక పాఠశాల విలీకరణ జీవో 117ను రద్దు చేయాలని, సీపీఎస్, జీపీఎస్‌లను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని, వేతన సవరణ కమిషన్‌ను నియమించాలని, 30శాతం మధ్యంతర భృతిని చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యులు బి.రామకృష్ణ, మండల అధ్యక్షులు జె.వెంకటకృష్ణుడు, నాయకులు రామకృష్ణ, అనిల్ కుమార్, బ్రహ్మయ్య, శివయ్య, రామస్వామి, రాంమోహన్‌రెడ్డి, సుందరం, బాలాజీ నాయక్, రామసుబ్బమ్మ, మధు, శ్రీనివాసులు, ప్రభాకర్‌రెడ్డి, గురునాథం, రామిరెడ్డి, మహిళ ఉపాధ్యాయురాలు మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థిని షేక్ లుబ్నా లైఖాకు మెడిసిన్ సీటు

**బనగానపల్లె, సెప్టెంబర్30, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని నీట్ ర్యాంకు సాధించిన షేక్ లుబ్నా లైఖా అనే విద్యార్థిని మెడిసిన్ సీటు సాధించింది. నీట్ ర్యాంక్ ఆధారంగా మెడిసిన్ సీటు కేటాయిస్తూ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శి ఫేజ్-2 ఫలితాలను ఆదివారం వెల్లడించారు. పట్టణంలోని ఖాజీవాడకు చెందిన ఆర్ఎంపి డాక్టర్ కీ.శే.అబ్దుల్ సమద్ కుమార్తె షేక్ లుబ్నా లైఖా నీట్‌లో 547 మార్కులతో 5079 స్టేట్ ర్యాంకు సాధించింది. ర్యాంక్ ప్రకారం విద్యార్థినికి కడప జిల్లాలోని ఫాతిమా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ కాలేజీలో వైద్యవిద్య అభ్యసించేందుకు సీటు కేటాయించారు. మెడిసిన్ సీటు పొందిన షేక్ లుబ్నా లైఖా స్థానిక ప్రియదర్శిని పాఠశాలలో 10వ తరగతి, స్థానిక కంకర గుర్రెడ్డి కళాశాలలో ఇంటర్ పూర్తి చేసింది. ఈ సందర్భంగా షేక్ లుబ్నా లైఖా తల్లి హసీనా మాట్లాడుతూ తన భర్త అబ్దుల్ సమద్ ఆర్ఎంపి డాక్టర్‌గా వైద్యసేవల్లో ఉంటూ కరోనా సమయంలో మృతి చెందారన్నారు. తండ్రి ఆశయాలకు అనుగుణంగా తాను కూడా వైద్యవృత్తిలో ఉండాలన్న ధ్యేయంతో తన కూతురు పట్టుదలతో చదివి మెడిసిన్ సీటు పొందడం గర్వంగా ఉందని ఆమె తెలిపారు. అదే విధంగా షేక్ లుబ్నా లైఖాకు మెడిసిన్‌లో సీటు రావడంతో పట్టణవాసులు, ప్రియదర్శినిపాఠశాల, కేజీఆర్ కళాశాల, కుటుంబ సభ్యులు, స్నేహితులు హర్షం వ్యక్తం చేశారు.



## రూ.4.90లక్షలు విలువ చేసే ఎరువులు నిలుపుదల

**నంద్యాల టెక్కె, 30 సెప్టెంబరు, ప్రభాతవార్త:** నంద్యాల మండలంలో సోమవారం ఎరువుల దుకాణాలలో వ్యవసాయాధికారులు తనిఖీలు చేపట్టారు. నంద్యాల మండల వ్యవసాయ అధికారి ఇ.ప్రసాదరావు ఆధ్వర్యంలో దుర్గాభవాని ఫెర్టిలైజర్స్ దుకాణంలో తనిఖీలు నిర్వహించి రూ.4.90లక్షలు విలువ చేసే 478కేజీల ఎరువులను నిలుపుదల చేశారు. ఈసందర్భంగా సహాయ సంచాలకులు అశోక్‌వర్ధన్‌రెడ్డి, డి.రాజశేఖర్‌లు మాట్లాడుతూ ఎరువుల దుకాణ యజమానులు ఎరువుల కొరత లేకుండా రైతులకు సరఫరా చేయాలని, స్టాక్ వివరాలు ఖచ్చితంగా నమోదు చేయాలన్నారు. ఎమ్మార్పీ ధరల కంటే అధికంగా ఎరువులు అమ్మరాదని, అమ్మకాలకు తప్పక రైతులకు బిల్లులు ఇవ్వాలని తెలిపారు. రైతులు అడిగిన పురుగు మందులను మాత్రమే ఇవా ్వలని నిబంధనలకు వ్యతిరేకంగా అమ్మకాలు జరిపితే వ్యవసాయ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## హాలహర్వి మండలంలో వీఆర్వోలకు బదిలీలు లేవా?

**ఆలూరు రూరల్, సెప్టెంబర్30, ప్రభాతవార్త:**

ఆలూరు మండలంలో పనిచేసే వీఆర్వోలకు బదిలీలు లేవా అని సీపీఎం పార్టీ తాలుకా నాయకులు కె.పి.నారాయణస్వామి అన్నారు. సోమవారం కె.పి.నారాయణస్వామి విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న సాధారణ బదిలీల్లో రెవెన్యూ విభాగంలో అందరి ్న బదిలీ చేస్తే హాలహర్వి మండలంలోని వీఆర్వోలను మాత్రం ఎందుకు బదిలీ చేయడంలేదని వారికి బదిలీలు వర్తించవా అని ఆయన ప్రశ్నించారు. హాలహర్వి మండలం పరిధిలో ఆయా గ్రామాల్లో వీఆర్వోలుగా పనిచేస్తున్న వారికి ఐదు సంవత్సరాలు గడస్తున్న ఎందుకు బదిలీ చేయడంలేదంటూ ఆయన అన్నారు. దీని వెనుక ఉన్న అంతర్యామేమిటో తెలియడంలేదన్నారు. బదిలీల విషయంలో ఈ వీఆరో ్వలు అవకతవకలు, పైరవీలు చేస్తున్నటు ్ల వార్తలు వస్తున్నయన్నారు. అందుకని కొంత మంది అధికార పార్టీ నాయకులు వారికి కావాల్సిన వీఆర్వోలను వేయించుకుంటున్నారని ఆరోపించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆ ప్రాంతంలో పనిచేయబట్టి కాలం గడిచిన కూడా వారు బదిలీ కాకపోవడం ఏమిటని ఆయన అన్నారు. దీని పై ఉన్నతాధికారులు దృష్టిసారించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం హాలహర్వి మండల కార్యదర్శి కృష్ణ పాల్గొన్నారు.

## ఆత్మకూరు జిల్లా సహకార బ్యాంకులో... రూ 78 లక్షలు అవినీతి అక్రమాలు

**: క్యాషియర్ అల్తాఫ్ పాసింగ్ ఆఫీసర్ రంగయ్యలను సస్పెండ్**
**: బ్యాంకులో నిల్వ ఉన్న డబ్బులను దోపిడీ చేసిన ఉద్యోగులు**
**: బ్రాంచ్ మేనేజర్ పులి రాజాకు క్యాష్ పై అనుమానం**
**: జిల్లా రీజినల్ చీఫ్ మేనేజర్ సమాచారం ఆత్మకూరు బ్యాంకులో తనిఖీలు**




**ఆత్మకూరు సెప్టెంబర్ 30 ప్రభాతవార్త :** ఆత్మకూరు జిల్లా సహకార బ్యాంకులో క్యాషియర్ గా విధులు నిర్వహిస్తున్న అల్తాఫ్ పాసింగ్ ఆఫీసర్ వి వి రంగయ్య అని ఇద్దరు ఉద్యోగులు బ్యాంకులో నిలువ ఉంచిన బ్యాలెన్స్ డబ్బులు రోజువారీగా పెద్ద మొత్తంలో రూ 78 లక్షలు అవినీతి అక్రమాలు చేయడంతో వెంటనే బ్రాంచ్ మేనేజర్ పులి రాజాకు క్యాష్ పై అనుమానం రావడంతో జిల్లా రీజినల్ చీఫ్ మేనేజర్ దృష్టికి తీసుకువెళ్లడంతో వెంటనే హుటా హుటిగా ఆత్మకూరు జిల్లా సహకార బ్యాంకులో నిల్వ ఉన్న క్యాష్ పై లెక్కలు చూడగా అందులో 78 లక్షలు అవినీతి అక్రమాలు చేసినట్లు వెళ్లడంతో వెంటనే ఇద్దరు ఉద్యోగులను సస్పెండ్ చేసేందుకు బ్యాంకు ఉన్నతాధికారులు చర్యలు తీసుకున్నారని సోమవారం బ్రాంచ్ మేనేజర్ పులి రాజు విలేకరులకు తెలిపారు బ్యాంకులో రికార్డులు క్యాష్ కు పలు వివరాలను జిల్లా రీజినల్ చీఫ్ మేనేజర్ సౌజన్య ఆధ్వర్యంలో అవినీతి అక్రమాలు గుర్తించినట్లు ఆత్మకూరు బ్యాంకు మేనేజర్ పులి రాజు తెలిపారు ఇంకా వీటికి సంబంధించిన పూర్తి వివరాలతో జిల్లా బ్యాంకు ఉన్నతాధికారులతో మీడియాకు తెలియజేస్తామని చెప్పారు

## దేవాలయాలలో చోరీలకు పాల్పడ్డ ముద్దాయి అరెస్ట్.. అర్బన్ సీఐ ఓబులేష్

**: రూ 24 వేలు ఒక గ్యాస్ సిలిండర్ రెండు తులాల వెండి నాగభరణాలు రికవరీ**
**: ఈ ముద్దాయి గతంలో ప్రకాశం జిల్లాలో దొంగతనాలపై 9 నెలలు జైలు శిక్ష అనుభవించాడు**

**ఆత్మకూరు సెప్టెంబర్ 30 ప్రభాతవార్త**



తరచుగా దేవాలయాలలో భక్తులు వేసిన కనుకలను చోరీలకు పాల్పడుతూ గ్యాస్ సిలిండర్ సహాయంతో ఆత్మకూరు ప్రాంతం పరిధిలో కొన్ని దేవాలయాలు మసీదులలో చోరీలకు పాల్పడ్డ ముద్దాయిని సోమవారం ఆత్మకూర్ అర్బన్ సీఐ ఓబులేసు అరెస్టు చేసి రిమాండకు తరలించడం జరిగిందని వివరించారు ముందుగా సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో సీఐ వెల్లడించిన వివరాలు ఇలా ఉన్నాయి... పట్టణంలోని గరీబ్ నగర్ లో నివాసముంటున్న మహబూబ్ బాషా అనే ముద్దాయి 2005 సంవత్సరంలో ప్రకాశం జిల్లాలోని ఒంగోలులో దొంగతనం కేసులో అక్కడి పోలీసులు అరెస్టు చేసి 9 నెలలు జైలు శిక్ష అనుభవించడం జరిగిందని అన్నారు ఆత్మకూరు పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో శివాలయం ఉమామహేశ్వరి దేవాలయం కొత్తపల్లి మండల పరిధిలోని దుద్యాల గ్రామంలో అబూబకర్ మజీద్ లో చోరీకి పాల్పడి పాములపాడు మండలం ఇస్కాల గ్రామంలో జుమ్మా మసీదు వెంకటాపురం మల్లెశ్వర స్వామి గుడిలో దొంగతనాలకు పాల్పడం జరిగిందని అన్నారు ఈ ముద్దాయి నుంచి రూ 24,000 నగదు ఒక గ్యాస్ సిలిండర్ రెండు తులాల వెండి నాగ ఆభరణాలు రికవరీ చేసి ముద్దాయిని రిమాండ్ కు తరలించడం జరిగిందన్నారు ముఖ్యంగా దేవాలయాలలో మసీదులలో చర్చిలలో ఆయా కమిటీ సభ్యులు సంఘ పెద్దలు మత పెద్దలు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా ముందుకు రావాలని అన్నారు దొంగతనాలు అరికట్టేందుకు ప్రజల చేతుల్లోనే ఉందని వివరించారు గ్రామీణ ప్రాంతాలలో ఏవైనా ప్రజా సమస్యలు ఉంటే వెంటనే పోలీసుల దృష్టికి తీసుకొని వస్తే ఆ సమస్యలను పరిష్కరిస్తామని సీఐ మీడియా ముందు తెలిపారు ఈ కేసు విషయంలో ఎస్సై వెంకట నారాయణ రెడ్డి ఏఎస్ఐ శంకర్ రెడ్డి క్రైమ్ పార్టీ పోలీసులు శ్రీనివాసులు యాదవ్ బాలకృష్ణ రవి నాయక్ హోంగార్డు అమీర్ అంజా మరియు మహిళా పోలీసు తోపాటు సిబ్బందిని సిఐ అభినందించారు

## బాలికల వసతి సంక్షేమ గృహంలో దుప్పట్ల పంపిణీ

**: సంక్షేమ వసతి గృహాల విద్యార్థినీలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తాం**
**: ఆత్మకూరు సహాయ సాంఘిక సంక్షేమ అధికారి బట్టు అంకన్న**

**ఆత్మకూరు సెప్టెంబర్ 30 ప్రభాతవార్త**

ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలలో చదివే విద్యార్థిని విద్యార్థులకు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించే విధంగా అధికార యంత్రాంగం ముందు ఉంటుందని ఆత్మకూరు సహాయ సాంఘిక సంక్షేమ శాఖ అధికారి బట్టు అంకన్న పేర్కొన్నారు సోమవారం పట్టణంలోని కిషన్ సింగ్ వీధిలో ప్రభుత్వ బాలికల వసతి గృహంలో వార్డెన్ అమ్మని బాయ్ ఆధ్వర్యంలో విద్యార్థినీలకు దుప్పట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి మాట్లాడుతూ... చదువుతోపాటు విద్యార్థినిలు అన్ని రంగాలలోముందుండాలనిఅన్నారుప్రభుత్వ వసతి సంక్షేమ గృహాలలో విద్యార్థిని లకు నాణ్యమైన పౌష్టిక ఆహారం అందించే విధంగాప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుం దనిఅన్నారుజిల్లాసాంఘిక సంక్షేమ శాఖఅధికారులఆదేశాల మేరకు ప్రభుత్వ వసతి గృహాలలో విద్యార్థిని విద్యార్థులకు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించే విధంగా అధికార యంత్రాంగం పని చేస్తుందని అన్నారు ఏవైనా విద్యార్థుల సమస్యలు వార్డెన్ల సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొని రావాలని వివరించారు ఈ కార్యక్రమంలో విద్యార్థినిలు హాస్టల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఉపాధి కొరకు హిందీ నేర్చుకోవడం ఎంతో అవసరం

**కర్నూలు విద్య, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త:** సిల్వర్ జూబ్లి ప్రభుత్వ కళాశాల కర్నూలు సోమవారం హిందీ భాషా దినోత ్సవ వేడుకలను హిందీ విభాగ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమానికి ప్రిన్సిపాల్ వివిఎస్ కుమార్ అధ్యక్షత వహించారు. తన ప్రసంగంలో హిందీ భాషా ఔనత్యం గురించి ఎంతో గొప్పగా తెలిపారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన క్లస్టర్ యూనివర్శిటి రిజిస్టర్ కె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉపాధి కొరకు హిందీ నేర్చుకోవడం ఎంతో అవసరం తెలిపారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న డా.సలీం బాషా మాట్లాడుతూ భారతీయ భాషల్లో హిందీ యొక్క ప్రాముఖ్యత గురించి స్వాతంత్ర్యం నాటి నుండి నేటి వరకు భారతదేశ చరిత్రలో హిందీ పాత్ర గురించి వివరించారు. ఈకార్యక్రమం నిర్వహించిన ఎం పార్వతీ హిందీ విభాగాధ్యక్షురాలు ప్రసంగిస్తు హిందీ భాషాను ప్రభుత్వం ప్రోత ్సహించాలని తెలిపారు. ఈకార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఆర్ ప్రసాద్‌రెడ్డి, గణిత విభాగ అధ్యక్షులు చంద్రశేఖర్,ప్రేరణదాయకమైన ప్రసంగాలు చేశారు. పరీక్షల్లో అత్యధికమార్కులు పొందిన విద్యార్థులకు, వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈకార్యక్రమం అద్భుతమై సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శనతో ముగిసింది.

## చట్టాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

**కొత్తపల్లి, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త:**

చట్టాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని కొత్తపల్లి ఎస్ఐ కేశవ విద్యార్థులకు సూచించారు. ఆయన సోమవారం మండల కేంద్రంలోని జడ్పీ పాఠశాలలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉంటే నేరాలు చేయడానికి భయపడతారని సూచించారు. బాలికలు చట్టాలపై అవగాహన కలిగి ఉంటే ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు. మంచి ప్రవర్తన కలిగిన విద్యార్థులు జీవిత లక్ష్యాలను సాధించగలరన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుంటే మంచిస్థాయికి చేరుకుంటారని తెలిపారు. చెడు వ్యసనాలకు బానిస కాకుండా సత్‌ప్రవర్తన కలిగి ఉండాలన్నారు. చట్టాలపై అవగాహన పెంచుకొని ఇతరులకు అవగాహన కల్పించాలన్నారు. ఫోక్సో చట్టం సమాచార హక్కు చట్టం తదితర చట్టాలపై అవగాహన కల్పించారు. జడ్పీ హైస్కూల్ హెచ్ఎం ఎం వెంకటేశ్వర్లు తదతరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ సెప్రక్ త్రో క్రీడాకారుడికి సన్మానం

**ఆలూరు రూరల్, సెప్టెంబర్30, ప్రభాతవార్త:** క్రీడలకు ప్రోత్సాహం అందిస్తామని వెంకటేశ్వర డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ కెంజిడప్ప, పీఈటీలు కవిరాజు, సరోజలు అన్నారు. సోమవారం వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో క్రీడాకారుడు మధును ఘనంగా సన్మానించి కళాశాల తరుపున రూ.5వేలు నగదు పారితోషకం అందించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ కెంజిడప్ప మాట్లాడుతూ ఆలూరు పట్టణానికి చెందిన మధు సెపక్ త్రో పై ఉన్న ఆసక్తితో చైనాలో జరిగిన పోటీల్లో ఏపీ నుంచి ప్రాతినిధ్యం వహించి కాంస్యం పతకం సాధించడం అభినందనీయమన్నారు. ఇలాగే ముందుందు పతకాలు మరెన్నో పథకాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. అలాగే మధు గురువు పీఈటీ హనుమంతరెడ్డి మాట్లాడుతూ నా శిష ్యుడు అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. అలాగే నాకు, కళాశాలకు పేరు తీసుకువచ్చినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. మధు మరిన్ని పోటీల్లో పాల్గొని పతకాలు సాధించి తల్లిదండ్రులకు, కళాశాలకు, గురువులకు మంచి పేరు తీసుకురావాలని ప్రిన్సిపాల్ కెంజిడప్ప, పీఈటీ హనుమంతరెడ్డిలు ఆకాంక్షించారు.

## ఏపీ రాష్ట్ర హాకీ అధ్యక్షులుగా చాణక్యరాజు

**నంద్యాల టెక్కె, 30 సెప్టెంబరు, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హాకీ అధ్యక్షుడిగా బి.చాణక్యరాజును గుంటూరులో ఆదివారం జరిగిన సర్వసభ్య సమావేశంలో ఎన్నుకున్నారు. హాకీ డైరెక్టర్‌గా ఎం.నిరంజన్‌రెడ్డిని, కార్యదర్శిగా హర్షవర్ధన్‌ను, కోశాధికారిగా థామస్ పీటర్‌ను ఎన్నుకున్నారు. ఎస్పీజీ పాఠశాలలో సోమవారం జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర హాకీ అధ్యక్షుడిగా ఎంపికైన చాణక్యరాజును ఎస్పీజీ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎంఎఫ్ఎస్.జీవలత, నంద్యాల జిల్లా జాయింట్ సెక్రటరీ దివాకర్‌తోపాటు మాణిక్యరాజు, స్టీఫెన్, కెనెడి, క్రీడాకారులు చాణక్యరాజును అభినందించారు.

## చిన్నతుంబళంలో ఇరువర్గాల మధ్య ఘర్షణ

**:- ఇద్దరికి తీవ్ర గాయాలు-14మందిపై కేసు నమోదు**

**పెద్దకడుబూరు,సెప్టెంబరు 30,ప్రభాతవార్త**



మండల పరిధిలోని చిన్నతుంబళం గ్రామంలో బోయ,కమ ్మరి వర్గీయుల మధ్య ఘర్షణ చోటుచేసుకుని ఘర్షణలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయని బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు బోయ సామాజిక వర్గానికి చెందిన 14మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నిరంజన్‌రెడ్డి విలేకర్లకు తెలిపారు. టిడిపి ఇంచార్ ్జగా రాఘవేంద్రరెడ్డిని అధికారికంగా ప్రకటించడంతో బోయ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులు ఆదివారం రాత్రి బాణసంచా కాలుస్తూ సంబరాలు చేసుకున్నారని మరుసటిరోజు తమ ఇళ్ల దగ్గరకి వచ్చి తమపై కట్టెలు,కత్తులు,కారంతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచారని బాధితులు కమ్మరి వీరేష్,కామవరం గంగాధర్‌లు విలేకర్లకు తెలిపారు. తమపై హత్యాయత్నానికి పాల్పడిన బోయ సామాజిక వర్గానికి చెందిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు బాధితులు తెలిపారు. జరిగిన సంఘటనపై కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## గిరిజన కుటుంబానికి ఆర్థికసహాయం

**కొత్తపల్లి, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త:** మండలంలోని జానాల గిరిజన గూడెంకు చెందిన బి పెద్ద లింగన్న (84) అనారోగ్యంతో సోమవారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న ఐటిడిఏ ప్రాజెక్టు మేనేజర్ కెజి నాయక్ గూడెం చెరుకొని గిరిజన కుటుంబాన్ని పరామర్శించి ఆర్థికసాయం అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన కుటుంబాలలో ఏవరైనా చనిపోతే ఐటిడిఏ తరుపున దహన సంస్కారాలకు ఆర్థిక సహాయం అందిస్తామన్నారు. అందులో భాగంగా పెద్దలింగన్న కుటుంబానికి మట్టి ఖర్చుల నిమిత్తం రూ.5 వేలు ఆర్థిక సహాయంగా అందించామన్నారు. కార్యక్రమంలో ఐటిడిఏ సిబ్బంది ఉన్నారు.

## సీఎం సహాయ నిధికి విరాళం అందజేసిన పొదుపు మహిళలు

**మిడుతూరు, సెప్టెంబర్30, ప్రభాతవార ;**



మిడుతూరు మండల పొదుపు మహిళ ఐక్య సంఘం తరపున వరద బాధితుల సహాయార్థం సీఎం సహాయ నిధికి రూ.1,67,860 సేకరించినట్లు ఏపీఎం సుబ్బయ్య తెలిపారు. సేకరించిన విరాళం చెక్కును మండల టీడీపీ కన్వీనర్ కాతా రమేష్‌రెడ్డి చేతులమీదుగా అందజేయడం జరిగింది. వరద బాధితుల సహాయార్థం విరాళాలు అందజేసిన పొదుపు మహిళలకు, సిబ్బందికి కాతా రమేష్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం సుబ్బయ్య, మండల ఐక్య సంఘం అధ్యక్షులు శ్యామలమ్మ, కోశధికారి రమణమ్మ, సెక్రటరీ శివమ్మ, మహిళా బ్యాంకు మేనేజర్ లక్ష్మి, సిబ్బంది భాను, సోమన్న, శంకరయ్య, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు భగవద్గీత పుస్తకాల పంపిణీ

**వెల్దుర్తి,సెప్టెంబర్30,ప్రభాతవార్త**

తిరుమల తిరుపతి దేవస్థానం ముద్రించి ఉచితంగా పంపిణీ చేసు ్తన్న భగవద్గీ ్గత పుస ్తకాలను సోమవారం మండలంలోని వెల్దుర్తి,సూదేపల్లి గ్రామాలలో కెవిఆర్ జూనియర్ కళాశాల,శ్రీవిద్యానికేతన్,శ్రీసత్యసాయి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్,సూదేపల్లి జిల్లాపరిషత్ హైస్కూల్ విద్యార్థినీ,విద్యార్థులకు హెల్పింగ్‌హ్యాండ్స్ సొసైటీ అధ్యక్షులు వి.యం.హరిసింహానాయుడు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా హరిసింహానాయుడు మాట్లాడుతూ ధర్మప్రచార పరిషత్ మల్లువెంకటరెడ్డి ఆదేశాల మేరకు ఈ పవిత్ర గ్రంథాలను పంపిణీ చేసు ్తన్నామన్నారు.ఈ పస్తుకాలను పఠించడంతో విద్యార్థులకు జ్ఞానంతో పాటు మోక్షం పొందవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో ఆయా కళాశాల,పాఠశాలల నిర్వాహకులు మధుసూధన్‌రావు,రమణయాదవ్,హరినాథ్,దివాన్‌వలి తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న డిప్యూటీ తహశీల్దార్‌కు ఘన సన్మానం

**వెల్దుర్తి,సెప్టెంబర్30,ప్రభాతవార్త**

వెల్దుర్తి మండల డిప్యూటీ తహశీల్దార్ ధనుంజయరెడ్డి గుడూరు మండలానికి బదిలీ అయ్యారు.బదిలీపై వెళ్తున్న డిటి ధనుంజయరెడ్డిని మండల తహశీల్దార్ చంద్రశేఖర్‌వర్మ ఆధ్వర్యంలో సోమవారం సర్వేయర్,ఆర్ఐ,విఆర్వోలు,రెవెన్యూ సిబ్బందితో కలిసి పూలమాల,శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ తనతో ఇక్కడ పనిచేసిన కొద్దిరోజుల్లో ఆయన నిబద్ధతతో అంకితభావంగా పనిచేశారన్నారు.ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ హేమంత్‌రెడ్డి,ఆర్ఐ మస్తాన్,జూనియర్ అసిస్టెంట్ మేరిజూలి,విఆర్వోల సంఘం అధ్యక్షులు బి.వి.రమణారెడ్డి,విఆర్వోలు యల్లక్రిష్ణ,మౌలాలి,ప్రసాద్‌బాబు,మద్దిలేటిస్వామి,పద్మ,ప్రతాప్,సర్వేయర్లు,కార్యాలయ సిబ్బంది మనోహర్,శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## నోరు అదుపులో పెట్టుకో నజీర్..మాదిగ నాగరాజు

**ఎమ్మిగనూరు ,సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:**

వైసిపిలో యువతను అడ్డుపెట్టుకొని వారికి రాజకీయ భవిష్యత్తు ఆశలు పెట్టి, చివరికి వారిని నట్టేట ముంచి రాజకీయ స్థానం దక్కించుకున్న నీవు మా ఎమ్మెల్యే బివి.జయనాగేశ్వర రెడ్డి గురించి మాట్లాడేటప్పుడు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని టిఎన్ఎస్ఎఫ్ నాయకుడు మాదిగ నాగరాజు ఆరోపించారు. సోమవారం ఆయన ఓ ప్రకటనలో తెలుపుతూ వైసిపి పార్టీని అడ్డుపెట్టుకొని భూ కబ్జాలు, దందాలు, అవినీతి, అక్రమాలకు పాల్పడి ఎర్రకోట కుటుంబానికి బినామీగా ఉంటూ వారికి ఆదాయ వనరుగా మారిన నీవు కూడ నేడు టిడిపి ప్రభుత్వంపై మా నాయకులపై బురదచల్లే మాటలు మానుకోవాలి.టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు నెలల వ్యవధిలోనే అభివృద్ది దిశగా అడుగులు వేస్తున్నారు. రోడ్లు అభివృద్ధి పనులకు టెంకాయలు కొట్టి వదిలేస్తే ..నేడు మా ఎమ్మెల్యే వాటిని పూర్తి చేసేందుకు సిద్ధమైయ్యారు. బివి అభివృద్దిని చూసి వైసిపి కౌన్సిలర్లు పార్టీలోకి వచ్చారే తప్ప నీలా అవినీతి,అక్రమాలకు, భూ కబ్జాలు చేయడానికి కాదని గుర్తుపెట్టుకో అని తెలిపారు. ఇప్పటికైనా టిడిపి నాయకులపై తప్పుడు ప్రచారం మానుకోవాలని లేని పక్షంలో తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.

## ఆల్‌ఫ్రెడ్ రాజుకు విపులఘనసన్మానం

**మంత్రాలయం,సెప్టెంబర్ 30,ప్రభాతవార్త :**

ఆల్ ఇండియా క్రిస్టియన్ కౌన్సిల్(ఏఐసిసి) రాష్ట్ర కార్యదర్శి మల్లెల ఆల్‌ఫ్రెడ్ రాజుకు కర్ణాటక రాష్ట్రానికి చెందినవిప్రబాంధవ శ్రీనివాస కళ్యాణ సేవాసమితి,సప్తరుషి సౌహారద పత్తిన సహకార సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు.స్థానిక శ్రీమఠంమధ్య కారిడార్ ఆవరణలో ఆయనకు శాలువాలతో జ్ఞాపికలను అందజేసి ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా సంస్థల డైరెక్టర్ గురురాజారావు మాట్లాడుతూ మల్లెల ఆల్‌ఫ్రెడ్‌రాజుతో గత27 సంవత్సరాలుగా స్నేహ సంబంధాలు కొనసాగుతున్నట్లు తెలిపారు. ఆయన చేసిన రియల్ ఎస్టేట్ వ్యాపారం ద్వారా తక్కువ ధరలకు కొనుగోలు చేసి,ఎక్కువ ధరకు క్రయించగా వచ్చిన ఆదాయంతో కర్ణాటక రాష్ట్రంలోని మైసూరు పట్టణంలో సొసైటీలు ఏర్పాటు చేశామన్నారు.ప్రస్తుతం సొసైటీలో సుమారు ఆరువేల మంది సభ్యులు ఉన్నట్లు పేర్కొన్నారు.ఈ సొసైటీ ద్వారా నేకమందికి విరివిగా ఋణాలు అందించి ఆర్థిక అభివృద్దికి సహకరించామన్నారు.సొసైటీ 25 వసంతాల సిల్వర్‌జూబ్లీ వేడుకలకు ఆహ్వానించామన్నారు.అయితే ఈ కార్యక్రమానికి ఆల్‌ఫ్రెడ్‌రాజు రాలేదన్నారు.కావున మేమే ఇక్కడికి వచ్చి ఆయనకు సన్మానం చేశామన్నారు.ఈ కార్యక్రమంలో శంకర్,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ ప్రతి ఉద్యోగికి తప్పనిసరి

**- ప్రిన్సిపాల్ శ్రీనివాసరెడ్డి**
**- ఉపాధ్యాయులు పాఠశాల విద్యార్థులు తమ పిల్లలుగా భావించాలి**

**ఆలూరు రూరల్, సెప్టెంబర్30, ప్రభాతవార్త:**

ప్రతి ప్రభుత్వ ఉద్యోగి తన ఉద్యోగ జీవితం ప్రారంభం నుండి పదవీ విరమణ కాలం ఆయా ప్రభుత్వాల ఆదేశాల ప్రకారం తెలుస్తుందని దానికి ప్రతిఒక్కరు కట్టుబడి ఉండాలని అలాగే పాఠశాల విద్యార్థులను తమ పిల్లలుగా ఉపాధ్యాయులు భావించాలని అప్పుడే పాఠశాల విద్యార్థులు అభివృద్ధి చెందుతారని అరికెర గురుకుల ప్రిన్సిపాల్ శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం తన పదవీ విరమణ సందర్భంగా అరికెర అంబేద్కర్ గురుకుల పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ తన ఉపాధ్యాయ జీవితం ఆలూరు నుండి ప్రారంభమై ఆలూరులోనే ముగిసిందని ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ తప ్పనిసరి అన్నారు. అయితే ఇన్నాళ్లు తనతో పనిచేసిన తోటి ఉపాధ్యాయులను, విద్యార్థులను వదిలి వెళ్లాలంటే కొంచెం బాధగా ఉందని ఇకా తన శేష జీవితాన్ని కుటుంబానికి అంకితం చేస్తామన్నారు. ఉపాధ్యాయులు సుధాకర్, రాజు, నరసింహులు, మనోజ్‌రాజు, బాలచంద్ర, స్కూల్ కమిటీ చైర్మన్ సునీల్, వైస్ చైర్మన్ చంద్రమోహన్‌లు ప్రిన్సిపాల్‌తో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ వారు కుటుంబంతో సంతోషంగా ఉండాలని కోరుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులు ప్రిని ్సపాల్‌కు చిత్రపటాన్ని బహుకరించారు. అలాగే పాత్రికేయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు శాలువ కప్పి పూలమాలలతో ప్రిన్సిపాల్ శ్రీనివాసరెడ్డి, సతీమణి హైమావతిని సత్కరించారు.

## కృత్రిమ ఎరువుల కొరత సృష్టిస్తే కఠిన చర్యలు

**-ఏఓ పవన్ కుమార్**

**వెలుగోడు, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త:** సోమవారం వెలుగోడు మండలంలోని ఎరువుల దుకాణాల్లో ఏఓ పవన్ కుమార్ అకస్మిక తనిఖీచేసి స్టాక్ వివరాలు, స్టాక్ రిజిష్టర్‌లు, గోడౌన్‌లోని స్టాక్ పరిశీలించారు. వారు మాట్లాడుతూ ఎరువుల డీలర్లు కృత్రిమ కొరతచేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతులకు అవసరాల మేరకు మాత్రమే ఎరువులను ఇవ్వాలని యూరియాకు వేరే ఎరువులు కాంప్లెక్స్‌లు రైతులకు అవసరాలకు మాత్రమే ఎరువులు ఇవ్వాలని యూరియాకు ఇతర ఎరువుల కాంప్లెక్స్ లింకుపెట్టరాదని డీలర్లను హెచ్చరించారు. డీలర్లు అధిక ధరలకు ఎరువులు అమ్మిన యూరియాకు కాంప్లెక్స్‌ఎరువుల ఇతర లింకులు ఇచ్చినా రైతులు మండల వ్యవసాయ అధికారికి తెలపాలని కోరారు. ఎరువుల నియంత్రణ చట్టం 1985 ప్రకారం స్టాక్‌లు, రిజిష్టర్‌లు నిర్వహించాలి. లేనిపక్షంలో లైసెన్స్ రద్దుచేస్తామని ఏఓ హెచ్చరించారు. స్థానిక దుర్గాభవాని ఫర్టిలైజర్ షాపు మరియు శ్రీనివాస అగ్రోకెమికల్స్ దుకాణాలు తనిఖీ చేయడం జరిగింది. ఈపంట నమోదు సూపర్ చెక్, 100 శాతం పూర్తి, వెలుగోడు మండలంలో ఖరీఫ్ 2024 సాగుచేసిన పంటలను ఈ పంట అనంతరం సూపర్ చెక్ నిర్వహించి 100 శాతం పూర్తి చేయడం అయిందని ఏఓ పవన్ కుమార్ తెలిపారు.

# అశేష జనవాహిని మధ్య కోలాహలంగా షేక్షావలి షాషావలి గంధం మహోత్సవం

**– వేలాది సంఖ్యలో తరలివచ్చిన భక్తులు**

**హోళగుంద, సెప్టెంబర్30, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఎల్లార్తి గ్రామంలో వెలసిన హజరత్ షేక్షావలి, షాషావలి గంధం మహోత్సవం అశేష జనవాహిని మధ్య కోలాహలంగా పీఠాధిపతి నూర్‌బాబా ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా పీఠాధిపతి నూర్‌బాబా మాట్లాడుతూ రాష్ట్రంలోనే ఎంతో ప్రసిద్దిగాంచిన హజరత్ షేక్షావలి, షాషావలి దర్గా గంధం మహోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర నలుమూలాల నుంచే కాకుండా కర్ణాటక, తెలంగాణ, తమిళనాడు, మహారాష్ట్ర రా ష్ట్రాల నుంచి భక్తులు ఈ ఏడాది అధిక సంఖ్యలో పాల్గొన్నరన్నారు. మత సామరస్యానికి చిహ్నంగా ఎల్లార్తి ఉరుసు ఉత్సవాలు ఈనెల 29,30, అక్టోబర్ 1వ తేది వరకు జరుగుతాయన్నారు. ఎల్లార్తిలో వక్ఫ్‌బోర్డు



అధికారులు వచ్చే భక్తుల కోసం మెరుగైన సేవలు అందించాలని ప్రత్యేకంగా నూర్‌బాబా కోరారు. ఎల్లార్తి దర్గా పక్కలో ఉన్న బాడుగ గదులు కొన్ని నిరుపయోగంగా ఉన్నాయని అవన్నీ తీసేసి రేకుల షెడ్ వేస్తే వచ్చే భక్తులకు రాత్రి సమయాల్లో



ఉండేందుకు అనుకూలంగా ఉంటుందన్నారు. అలాగే మహిళలకు ప్రత్యేకంగా టాయిలెట్, వాష్‌రూమ్‌లు నిర్మించాలని సూచించారు. ఎల్లార్తి గంధం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సయ్యద్ కుత్బుద్దిన్ మహమ్మద్ ఖాద్రీ ఉరవకొండ అలాగే సయ్యద్ జిలాని పాషా ఖాద్రీ ఆదోని, కె.ఎస్.ఎస్.బి కె.నూర్‌బాషా మదనపల్లి, సయ్యద్ అన్వర్ బాషా గుత్తి, సయ్యద్ గౌస్ మొహిద్దీన్ ఖాద్రీ చిక్‌మంగుళూరు(దాదాపహాడ్), సయ్యద్ రహంతుల్లా ఉసేని ఆదోని, పీఠాధిపతి తమ్ముడు సయ్యద్ మహమ్మద్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాత్రి వర్షం రావడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నరన్నారు. వచ్చే సంవత్సరంనాటికి వక్ఫ్‌బోర్డు అధికారులు భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా విశ్రాంతి తీసుకునేందుకు అన్ని వసతులు ఏర్పాటు చేయాలని వారు కోరారు. అలాగే ఆలూరు సీఐ, హోళగుంద పోలీస్‌స్టేషన్ సిబ్బంది అలాగే ఎల్లార్తి గ్రామ సర్పంచ్ కురువ చాముండేశ్వరి, ఎస్‌కె గిరి, దర్గాప్ప, ఎల్లార్తి మల్లికార్జునలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# నూతన గ్రంధాలయ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే చొరవ చూపాలి



**నందికొట్కూరు,సెప్టెంబర్ 30,ప్రభాతవార్త:** పట్టణంలో శిథిలమైన గ్రంధాలయ భవనం స్థానంలో నూతన గ్రంధాలయ భవనం నిర్మించేందుకు నియోజకవర్గం శాసనసభ్యులు గిత్తా జయసూర్య చొరవ చూపాలని సిపిఐ నాయకులు కోరారు. సోమవారం మిడుతూరు రోడ్డులోని శిథిలమైన గ్రంధ్రాలయం వద్ద ధర్నా చేసి అనంతరం ఎమ్మెల్యే కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు వి.రఘురాంమూర్తి, శ్రీనువాసులు మాట్లాడుతు 1946లో ప్రజలు చదువుకునేందుకు గ్రంధాలయం ఏర్పాటు కొరకు బి.ఎల్.యస్. గ్రంధి, వీరయ్య 0.45 సెంట్ల స్థలాన్ని గ్రంధాలయం కొరకు రిజిష్టర్ చేసి గ్రంధాలయాన్ని నిర్మించారని అయితే అది దాదాపు 22 ఏళ్ళ క్రితం కూలిపోయింది. అప్పటి నుండి అద్దె భవనంలో గ్రంధాలయం కొనసాగుతున్నదని, ఇదే అదునుగా కొంత మంది గ్రంధాలయ స్థలాన్ని ఆక్రమించగా కోర్టులో గ్రంధాలయానికి అనుకూలంగా తీర్పు వచ్చిందని వారు తెలిపారు. దాదాపు 50 వేలకు పైగా పట్టణంలో జనాభా వుందని అందరికి అందుబాటులో ఉండేలా దాతలు ఇచ్చిన స్థలంలో నూతన భవనం నిర్మించి యువత, వృద్దులు చదువుకునేందుకు అన్ని హంగులతో నూతన భవనాన్ని నిర్మించేందుకు ఎమ్మెల్యే తగు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వివిధ సంఘాలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

# ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి చేసిన త్యాగానికి తగిన ఫలం

**– టీడీపీ నంద్యాల పార్లమెంట్ వాణిజ్య విభాగం అధ్యక్షులు టంగుటూరి శీనయ్య**



**బనగానపల్లెరూరల్, సెప్టెంబర్30, ప్రభాతవార్త:**

ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి చేసిన త్యాగాన్ని గుర్తించిన తేదేపా అధిష్ఠానం ఆయనకు నామినేటెడ్ పదవి కట్టబెట్టడం చాలా ఆనందించదగ్గ విషయమని టీడీపీ నంద్యాల పార్లమెంట్ వాణిజ్య విభాగం అధ్యక్షులు, ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ నంద్యాల జిల్లా అధ్యక్షులు టంగుటూరి శీనయ్య పేర్కొన్నారు. ఈ మేరకు తెలుగుదేశం పార్టీ కష్టకాలంలో ఉన్న సమయంలో ధర్మవరం సుబ్బారెడ్డి పార్టీ వెన్నంటే ఉండి కార్యకర్తలకు అండగా నిలబడి వారి సంక్షేమం కోసం కృషి చేయడం జరిగిందన్నారు. తరువాత జరిగిన పరిణామాల్లో భాగంగా డోన్ నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి టిక్కెట్‌ను కూడా ధర్మవరం సుబ్బారెడ్డి త్యాగం చేయడం జరిగిందన్నారు. దీంతో తేదేపా జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఆయన తనయుడు, టీడీపీ యువనేత, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌ల సహకారంతో ధర్మవరం సుబ్బారెడ్డి నామినేటెడ్ పదవి దక్కడం చాలా హర్షించదగ్గ విషయమని టంగుటూరి శీనయ్య అన్నారు. ఈ మేరకు సోమవారం డోన్ నియోజకవర్గంలోని ధర్మవరం సుబ్బారెడ్డి కార్యాలయానికి టంగుటూరు శీనయ్య ఆధ్వర్యంలో శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు మల్లారెడ్డి, సీనియర్ న్యాయవాది నాగేంద్రారెడ్డి, టీచర్ నాగరాజు, యనకండ్ల ఖాదర్, యాగంటిపల్లె రఘురామిరెడ్డి, తలారి హరి, శ్రీరాముల రాంబాబు, మీరాపురం గోపాల్‌రెడ్డి, వంకదార ప్రసాద్, కోడి నాగేష్‌బాబు తదితరులతో కలిసి బనగానపల్లె నుంచి డోన్‌కు వెళ్లి ధర్మవరం సుబ్బారెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా టంగుటూరి శీనయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ధర్మవరం సుబ్బారెడ్డి కష్టాన్ని గుర్తించి సీడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా అవకాశం కల్పించడం చాలా ఆనందించదగ్గ విషయమన్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, మంత్రి నారా లోకేశ్‌కు ప్రతే ్యక కృతజ్ఞతలు తెలియజేస్తున్నమన్నారు. అలాగే ధర్మవరం సుబ్బారెడ్డి డోన్ నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను వైకాపా రాక్షస పాలన నుండి కాపాడుకుంటూ నియోజకవర్గాన్ని వదలకుండా ప్రతి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ఎన్నికల సమయంలో జరిగిన పరిణామాల్లో భాగంగా తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు డోన్ నియోజకవర్గం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి టిక్కెట్‌ను కూడా త్యాగం చేయడం జరిగిందన్నారు. తెలుగుదేశం పార్టీ అధిష్ఠానం కోట్ల జయసూర్య ప్రకాష్‌రెడ్డిని ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటిస్తే వారి గెలుపు కోసం ధర్మవరం సుబ్బారెడ్డి అహర్నిశలు కృషి చేయడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. నిస్వార్థంగా కష్టం చేసిన తరువాత ఫలితాలు అనేవి దైవనిర్ణయంగా భావించి ధర్మవరం సుబ్బారెడ్డి పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పార్టీ కోసం అలాగే నియోజకవర్గ ప్రజల కోసం పనిచేయడం జరుగుతుందని ఆయన కష్టానికి తగ్గట్లుగా పార్టీలో సముచిత స్థానం కల్పించడమే కాకుండా నామినేటెడ్ పదవి ఆయనకు కట్టబెట్టడం జరిగిందన్నారు. తేదేపాలో పనిచేసిన వారిని గుర్తించి వారికి మంచి పదవులు ఇవ్వడం ఆ పార్టీ అధినాయకుడికే దక్కిందన్నారు. అదే విధంగా రాష్ట్ర రోడ్లు, భవనాలు శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి సహకారంతో ప్రతిపక్షంలో ధర్మవరం సుబ్బారెడ్డి నిలదొక్కుకోవడం జరిగిందన్నారు. అనంతరం ధర్మవరం సుబ్బారెడ్డిని టంగుటూరి శీనయ్య శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డోన్ పట్టణ టీడీపీ అధ్యక్షులు సీఎం శ్రీనివాసులు, తేదేపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మేజర్ గ్రామ పంచాయతీ నందు మౌలిక వసతుల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి

**దేవనకొండ,సెప్టెంబరు 30,ప్రభాతవార్త**

దేవనకొండ మేజర్ గ్రామ పంచాయతీ నందు మౌలిక వసతుల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సిపిఐ మండల ప్రధాన కార్యదర్శి ఎం నరసరావు,సిపిఐ మండల నాయకులు వై కండప్పలు డిమాండ్ చేశారు. ఈ సందర్బంగా సోమవారం స్పందన కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి ఎంపిడిఓని కలిసి మండలంలో నెలకొన్న సమస్యలపై వినతిపత్రం అందచేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ మేజర్ గ్రామ పంచాయతీ నందు 14వార్డులు ఉన్నప్పటికీ చాలా వార్డుల నందు డ్రైనేజీ కాలువలు లేక రోడ్లపైననే మురుగునీరు ప్రవహించి దుర్గంధ భరితంగా ఉందన్నారు. అలాగే సిసిరోడ్లు లేకపోవడం వలన వర్షాలు వస్తే రోడ్లన్నీ జలమయమై కాలనీప్రజలు నడవలేని పరిస్థితిలో కొన్ని వార్డులు ఉన్నాయన్నారు. అలాగే కొన్ని కాలనీల నందు వీధిలైట్లు లేక రాత్రి సమయంలో వీధికుక్కల బెడదతో పాటు విష సర్పాలు సంచరించడం వలన వృద్దులు,పిల్లలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీధిలైట్లు ఏర్పాటు చేయాలని గతంలో అనేకమార్లు పంచాయతీ కార్యదర్శి,ఎంపిడిఓ కార్యాలయ అధికారులను కోరినప్పటికీ విద్యుత్ శాఖ అధికారులకు సిఫారసు చేసి చేతులు దులుపుకోవడం తప్ప పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. వీధిలైట్లు ఏర్పాటు చేసే విషయంపై గ్రామ పంచాయతీ కార్యదర్శిని పలుమార్లు కోరగా నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడం జరిగిందన్నారు. వీధిలైట్లు ఏర్పాటు చేసి ప్రజల ఇబ్బందులను తొలగించాలన్నారు. అలాగే పాత ఇనుప విద్యుత్ స్థంబాల స్థానంలో నూతన సిమెంట్ విద్యుత్ స్థంబాలు ఏర్పాటు చేయాలన్నారు. గ్రామంలో చెత్తాచెదారం వేయుటకు డంపింగ్ యార్డు ఏర్పాటు చేసి మేజర్ గ్రామ పంచాయతీలో సేకరించిన చెత్తాచెదారంను డంపింగ్ యార్డు నందు వేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. సంతమార్కెట్‌కు ప్రహారీగోడ నిర్మించి మార్కెట్ నందు షెడ్డులు ఏర్పాటు చేసి ప్రజల అవసరాలు తీర్చాలన్నారు. తాగునీటి పైప్‌లైన్ వ్యవస ్థను క్రమపద్ధతిలో నిర్వహించాలన్నారు. సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని ఎంపిడిఓను కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి రాజశేఖర్,ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి రామాంజి, ఏఐఎస్‌ఎఫ్ మండల కార్యదర్శి భాస్కర్,సిపిఐ నాయకులు నాగన్న,వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# 30 శాతం మధ్యంతర భృతి ప్రకటించాలి



**గడివేముల, సెప్టెంబర్30, ప్రభాతవార్త;** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు తక్షణమే 30 శతం మధ్యంతర భృతి ప్రకటించాలని ఏపీటీఎఫ్ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి నగిరి శ్రీనివాసులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని గడిగరేవుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన ఏపీటీఎఫ్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏపీటీఎఫ్ ఆవిర్భవించి 80 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అక్టోబర్ 6, 7, 8 తేదీల్లో విజయనగరంలో జరిగే ఓక్ జూబ్లీ వేడుకలు, 20వ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక మహాసభలను విజయవంతం చేయాలని ఉపాధ్యాయులను కోరారు. రాష్ట్ర మహాసభలకు సంబంధించిన గోడ పత్రికలను విడుదల చేశారు. ఈ మహాసభల్లో రాష్ట్ర మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, ఎమ్మెల్యేలు, విద్యావేత్తలు, మేధావులు పాల్గొంటారన్నారు. విద్యాప్రగతి, ఉపాధ్యాయ సంక్షేమం, సమాజ శ్రేయస్సు, మహిళా సాధికారత, నూతన జాతీయ విద్యావిధానం 2020, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యపై అనుసరిస్తున్న విధానాలపై ఈ మహాసభల్లో చర్చించి తీర్మానాలు చేసి ప్రభుత్వానికి పంపడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా మహిళా కార్యదర్శి యు.కవిత, మండలశఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం.ప్రతాపరెడ్డి, ఎల్.బాలస్వామి, బి.రాంపుల్లారెడ్డి, జి.శ్రీరాములు, పి.మల్లికార్జున, సి.మారెన్న, లక్ష్మిదేవి, లలిత, కోమలమ్మ, చంద్రావతి, ఆదిశేషమ్మ, హరిత తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ల పంపిణీలో తెదేపా నాయకులు, కార్యకర్తలు..

**నందికొట్కూరుటౌన్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త :**

నేటి నుంచి జరిగే పెన్షన్ల కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరూ పాల్గొనాలని అ పార్టీ రాష్ట్ర కార్యాలయం నుంచి వచ్చిన అదేశాల మేరకు నందికొట్కూరు నియోజకవర్గంలో పెన్షన్ల పంపిణీలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. సోమవారం ఈ విషయంపై ఎమ్మెల్యే గిత్తా జయసూర్య మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్ధానం మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పెంచిన పెన్షన్లను వెంటనే అందజేసి పెన్సనర్ల హృదయాల్లో చెరగని ముద్ర వేశారన్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో సచివాలయ సిబ్బందితో కలసి అ ప్రాంత తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొని పెన్షనర్లకు తెదేపా ప్రభుత్వం చేస్తున్న సంక్షేమాన్ని వివరించాలన్నారు. నాయకులు, కార్యకర్తలు ప్రజల మధ్య ఉంటూ నిత్యం ప్రభుత్వం పేదలకు అందజేసే పథకాల గురించి వివరించాలని కోరారు.

# పాఠశాల అభివృద్దిలో పూర్వ విద్యార్థులు భాగస్వాములు కావాలి

**వెలుగోడు, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త:** పాఠశాల అభివృద్ధిలో పూర్వ విద్యార్థులు భాగస్వాములు కావాలని వెలుగోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయులు హెగ్డే సత్యనారాయణరావు అన్నారు. 1996-97 పదవతరగతి పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో సోమవారం పాఠశా లకు ఇన్వర్టర్, బ్యాటరీలను బహుకరించారు.



ఈసందర్బంగా ప్రధానోపాధ్యాయులు హెగ్డే సత్యనారాయణరావు, సీనియర్ ఉపాధ్యాయులు రవిశంకర్‌రావులు మాట్లాడుతూ తాము చదువుకున్న పాఠశాలను గుర్తించుకొని ఇన్వర్టర్ బ్యాటరీలను అందించడం అభినందనీయమన్నారు. విద్యార్థిని విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించి ఉన్నత స్థానాలకు ఎదిగి పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ఈకార్య క్రమంలో పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ షేక్ ఖాదర్ బాష, పూర్వ విద్యార్థులు గోపాల్, ఇంతియాజ్, శ్రీకాంత్, వహిద్, ప్రబాకర్, సురేంద్ర, ఫయాజ్, ముక్రంజ, సలీం ఖాన్, ఇబ్రహీం, అలీ హసన్, రమణారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు స్పోర్ట్స్, స్కూల్ కిట్లు పంపిణీ



**గడివేముల, సెప్టెంబర్30, ప్రభాతవార్త;** గడివేముల మండలంలోని బిలకలగూడూరు గ్రామంలో సోమవారంనాడు ఎంపీయూపీ స్కూల్‌లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు జేఎస్‌డబ్ల్యూ యాజమాన్యం ఆధ్వర్యంలో స్కూల్ కిట్స్, స్పోర్ట్స్ కిడ్స్‌ను పంపిణీ చేశారు. జేఎస్‌డబ్ల్యూ సీఎస్‌ఆర్ హెడ్ రవికుమార్ మాట్లాడుతూ విద్యతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఉంటుదన్నారు. విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని, వచ్చే నెలలో మండలస్థాయిలో పోటీలు జరపడం జరుగుతుందన్నారు. ఈ పోటీలకు సన్నద్ధం కావాలని, పోటీల్లో విద్యార్థులు రాణించి బిలకలగూడూరు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. బూజునూరు, బిలకలగూడూరు గ్రామ పంచాయతీల్లోని పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు జిందాల్ యాజమాన్యం ఆధ్వర్యంలో స్కూల్ బ్యాగ్, యూనిఫాంలు, పుస్తకాలు, క్రీడా వస్తువులు అందజేశామని జిందాల్ యాజమాన్యం తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఎస్‌డబ్ల్యూ సీఎస్‌ఆర్ టీం హెడ్ రవికుమార్, టీడీపీ నాయకులు సుదర్శన్‌రెడ్డి, రఫిక్, జయప్రకాష్‌రెడ్డి, సీఎస్‌ఆర్ విజయలక్ష్మి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# సంగమేశ్వరంలో ప్రత్యేక పూజలు

**కొత్తపల్లి, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త:** కొత్తపల్లి మండలం సప్తనదుల సంగమేశ్వరంలోని ఎగువ ఉమామహేశ్వరంలో ఆలయ పురోహితులు తెలకపల్లి రఘురామశర్మ సోమవారం ప్రతే ్యక పూజలు నిర్వహించారు. దేవతా మూర్తులకు ప్రతే ్యక అలంకరణలో అలంకరించి పూజలు నిర్వహించారు. సోమవారం విశేషదినం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి సంగమేశ్వర క్షేత్రాన్ని దర్శించుకున్నారు.

# చట్టాల గురించి విద్యార్థినీలు తెలుసుకోవాలి.....

**– బాగా చదువుకుని లక్ష్యాలను సాధించాలి ; ఎస్ఐ నాగార్జునరెడ్డి**

**గడివేముల, సెప్టెంబర్30, ప్రభాతవార్త;** చట్టాలపై విద్యార్థినీలు ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని ఎస్ఐ సి.సి.నాగార్జునరెడ్డి సూచించారు. ఈ మేరకు సోమవారం స్థానిక మోడల్ స్కూల్‌లో విద్యార్థినీలకు ఎస్పీ ఆదిరాజ్‌సింగ్ రాణా ఆదేశాల మేరకు విద్యార్థినీ లకు అవేర్‌నెస్ ప్రోగ్రామ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడారు. సమాజంలో ఆడవారిపై జరుగుతున్న నేరాలు, స్కూలు,



కాలేజీల్లో జరుగుతున్న ర్యాగింగ్, ఈవ్ టీజింగ్‌ల గురించి వివరించారు. సైబర్‌నేరాలకు గురికావొద్దని సూచించారు. ట్రాఫిక్ రూల్స్ పాటించాలన్నారు. ఎవరైనా విద్యార్థినీల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. బ్యాడ్ టచ్, గుడ్ టచ్ ఏమిటో తెలుసుకోవాలన్నారు. ఏదైనా ఆపద సమయంలో డయల్ 100 లేదా 112కు ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు. విద్యార్థినీలు బాగా చదువుకుని జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని పిలుపునిచ్చారు. చదువుతోనే ఉజ్వల భవిష్యత్ సాధ్యమని, అనుకున్న లక్ష్యాలను సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శైలజ, ఉపాధ్యాయులు, విద్యార్థినీలు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటించే ప్రాంతాల.. భద్రత ఏర్పాట్లు

**: కర్నూలు రేంజ్ డిఐజి,జిల్లా ఎస్పీ**



**పత్తికొండ,సెప్టెంబరు 30,ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేడు ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం సందర్బంగా పత్తికొండ మండలం పుచ్చకాయలమాడ గ్రామంలో పర్యటించనున్న నేపథ్యంలో కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపిఎస్,జిల్లా ఎస్పీ జి బిందుమాధవ్ ఐపిఎస్‌లు సంయుక్తంగా పర్యటన ప్రాంతాలను సోమవారం పరిశీలించారు. హెలీప్యాడ్,సభా ప్రాంగణం,సిఎం కాన్వాయ్ రిహార్సల్స్, పార్కింగ్ స్థలాలను పరిశీలించారు. ఎటువంటి ఆటంకం కలుగకుండ చూడాలని అధికారులను వారు ఆదేశించారు. సిఎం పర్యటన రూట్‌మ్యాప్‌ను పరిశీలించారు. ఎక్కడికక్కడ పటిష్ట భద్రత ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. పుచ్చకాయలమాడలో సిఎం ఎన్‌టిఆర్ భరోసా పించన్లు పంపిణీ చేసే గృహాల వద్ద కర్నూలు రేంజ్ డిఐజి,జిల్లా ఎస్పీలు భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీలు వెంకటరామయ్య, రామాంజినాయక్, సోమన్న,సిఐలు,ఎస్ఐలు ఉన్నారు.

# పారిశుద్ధ్య పనుల పరిశీలన

**కర్నూలు మున్సిపల్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త:** నగరంలోని ఆశోక్‌నగర్, వెంకటరమణ కాలనీ, లెబర్ కాలనీ తదితర ప్రాంతాల్లో సోమవారం నగరపాలక కమిషనర్ ఎస్ రవీంద్రబాబు పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ప్రతిరోజు ప్రతిఇంటి వద్ద చెత్తా సేకరించాలని, జన నివాసాల మధ్య ఖాళీ స్థలాల్లో పిచ్చి మొక్కలు తొలగించాలని అదేశించారు. పారిశుద్ధ్య పనులు సక్రమంగా నిర్వహించాలని అధికారులను కమిషనర్ అదేశించారు. ఈకార్యక్రమంలో ఆరోగ్యధికారి డా.వి.విశ్వేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.



# పగిడ్యాలలో స్వచ్చతహి సేవ కార్యక్రమంపై ర్యాలీ

**పగిడ్యాల, సెప్టెంబరు 30, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన పగిడ్యాల గ్రామ పంచాయతీ లో స్వచ్చతహి సేవ కార్యక్రమంలో భాగంగా 14వరోజు సోమవారం మండల విస్తరణాధికారి బిఎల్ నాగేంద్రయ్య అధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. చెత్త నిర్వాహణపై అవగాహన వీదులను శుభ్రపరుచుటకు , తదితర కార్యక్రమాలునిర్వహించారు. ఈ కార్యక్రమంలో



ఎంపిడిఓ బివి.రమణ, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి మురళీమోహన్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శిఉపేంద్రారెడ్డి, సచివాలయ సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# అనాధ పిల్లలకు నిత్యవసర సరుకులు పంపిణి

**ఎమ్మిగనూరు ,సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:** జనసేన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు కొణిదల పవన్ కళ్యాణ్, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర మహిళా సాధికారిత ఛైర్మన్ ఎమ్మిగనూరు నియోజకవర్గం ఇంచార్జ్ రేఖాగౌడ్‌ల పిలుపు మేరకు జనసేన పార్టీ నాయకులు లక్ష్మన్న అధ ్వర్యంలో పూలే అంబేద్కర్ ఎడ్యూకేషనల్ సొసైటి అనాధ బాలుర సంరక్షణ కేంద్రంలో



పిల్లలకు ప్రతి సోమవారం భోజనం ఏర్పాటు నిర్వహించడం జరుగుతుందన్నారు. అనాధ పిల్లలకు నిత్యవసర సరుకులను ఫ్యాన్ సొసైటి అధ్యక్షులు నరసన్న గారికి అందచేశారు. ఈకార్య క్రమంలో జనసేన కార్యకర్తలు షబ్బీర్, ఖాజా, జావిద్, మహబూబ్, వినోద్ కుమార్, మహేష్, ఈరన్న కమిటి సభ్యులు నాగరాజు, యువరాజు పాల్గోన్నారు.

# కేవీకేలో షెడ్యూల్ కులాల ఉపప్రణాళిక



**ఎమ్మిగనూరు క్రైం ,సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:**

కృషి విజ్ఞాన కేంద్రం బనవాసి నందు షెడ్యూల్ కులాల ఉపప్రణాళిక కార్యక్రమం సోమవారం కోఆర్డినేటర్ రాఘవేంద్ర చౌదరి, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం నుంచి శాస్త్రవేత్తలు డా.రాధ కుమారి, డా.వెంకట రమణమ్మ, డా.రవి ప్రకాష్ రెడ్డి, డా.చందన, డా.మౌనిక, డా.నిరంజన్‌ల అధ్వర్యంలో నిర్వహించడ ం జరిగింది. ఈసందర్బంగా రాఘవేంద్ర చౌదరి మాట్లాడుతూ ఎమ్మిగనూరు ప్రాంతంలో ప్రొద్దుతిరుగుడు వేసే రైతులు తక్కువగా ఉన్నారని, రైతులకు పొద్దు తిరుగుడు విత్తనాలు ఉచితంగా ఇస్తున్నామని, ఎమ్మిగనూరు నియోజకవర్గం రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. షెడ్యూలు కులాలకు తారపాల్, గడ్డపార, కొడవలి ఉచితంగా ఇస్తున్నామని తెలిపారు. పశువులు, గొర్రెలలో అధిక వర్షపాత సమయంలో తీసుకోవాల్సి న జాగ్రత్తలు, పశుగ్రాసాల గురించి రైతులకు అవగాహన కలిగిస్తూ మట్టి నమూనా ఎలా సేకరించాలి, ఎంత లోతులో తీసుకోవాలి, ఏ సమయంలో మట్టి పరీక్ష చేయించాలనే విషయాల గురించి వివరించారు.

# స్వచ్చభారత్ ర్యాలీ.. డిగ్రీ కళాశాల విద్యార్థులు




**నందికొట్కూరు,సెప్టెంబర్ 30,ప్రభాతవార్త:** స్తానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఎన్.ఎస్.ఎస్.అధికారి ఖాజాహుస్సేన్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛభారత్ ర్యాలీని కళాశాల ప్రిన్సిపాల్ డా.ఆర్.సునీత ప్రారంభించారు. సోమవారం జరిగిన ర్యాలీ పట్టణంలోని ప్రధాన రహదారుల నుండి పటేల్ సెంటర్ వరకు చేశారు. ఈ సంధర్భంగా ర్యాలీలో విద్యార్థులు స్వచ్ఛభారత్ అందరి భాధ్యత, పరిసరాల పరిశుభ్రత ఆరోగ్యానికి తొలిమెట్టు, పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు, ఆరోగ్యమే మహాభాగ్యం అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డా,బి.పరిమళాదేవి,డా..తలాట్‌ఫర్వీన్, డా.రఘుపతిరెడ్డి, డా.అన్వర్‌హుస్సేన్, కళాశాల సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# పండ్లతోటల పెంపకంలో సమగ్ర సస్యరక్షణ పాటించాలి

**పత్తికొండ,సెప్టెంబరు 30,ప్రభాతవార్త**

పండ్లతోటల పెంపకంలో సమగ్ర సస్యరక్షణ విధానాలు పాటించాలని సేద్రీస్ సంస్థ టెక్నికల్ మేనేజర్ రాహుల్ అన్నారు. సోమవారం పట్టణంలోని నవయూత్ అసోసియేషన్ కార్యాలయంలో ఉద్యానవన రైతులకు పండ్లమొక్కల పెంపకం మరియు సమగ్ర సస్యరక్షణపై శిక్షణ కార్యక్రమాన్ని సేద్రీస్ మరియు నవయూత్ అసోసియేషన్ సంయుక్త



ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పండ్లమొక్కల పెంపకంలో తీసుకోవాల్సి న జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించారు. మొక్కల పెరుగుదలలో ఎదురయ్యే సమస్యలు మరియు వాటిని ఏ విధంగా నిర్మూలించుకోవచ్చునో అనే అంశాలపై దృశ్యమాలికతో చూపించి అర్థమయ్యేరీతిలో రైతులకు వివరించడం జరిగిందన్నారు. అలాగే క్షేత్రస్థాయిలో చీని,మామిడికి సంబంధించిన ఆగ్రో ఫారెస్ట్రీ మోడల్స్‌ని సందర్శించి రైతులకు చూపించారు. పండ్లమొక్కల పెంపకం ద్వారా రైతులు అధిక లాభాలు పొందవచ్చని నవయూత్ అసోసియేషన్ అధ్యక్షులు వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో సేద్రీస్ ప్రోగ్రాం మేనేజర్ నారాయణ,నవయూత్ అసోసియేషన్ సిఈఓ నరసింహులు,సేద్రీస్ సిబ్బంది సుధాకర్,అశోక్,రైతులు పాల్గొన్నారు.

# పశ్చిమ ప్రాంత రైతాంగానికి న్యాయం చేయాలి: ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి

**- వేదావతి,నగరడోన,హంద్రీనీవా తూము ఏర్పాటు చేయాలి**
**- నియోజకవర్గ అభివృద్ధికి వివక్ష లేకుండా నిధులు కేటాయించాలి**



**చిప్పగిరి,సెప్టెంబరు 30,ప్రభాతవార్త**
రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పత్తికొండ పర్యటనకు విచ్చేస్తున్న సందర్భంగా పశ్చిమ ప్రాంత రైతాంగానికి న్యాయం చేయాలని ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి కోరారు. సోమవారం చిప్పగిరిలో ఆయన స్వగృహంలో విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యే విరుపాక్షి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కర్నూలు జిల్లా పత్తికొండ నియోజకవర్గంలో పర్యటన చేయబోతున్నారని ఆయన జిల్లా పర్యటనలో జిల్లా రైతాంగానికి స్పష్టమైన మెసేజ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. పశ్చిమ ప్రాంతం చాలా వెనుకబడిన ప్రాంతమని అభివృద్ధి లేక ఎక్కడ వేసిన గొంగళి అక్కడ అన్న చందంగా రైతాంగం పరిస్థితి ఏర్పడిందన్నారు. వేదావతి,నగరడోన,హంద్రీనీవా కాలువకు తూము ఏర్పాటు చేసి పశ్చిమ ప్రాంత రైతాంగానికి న్యాయం చేస్తే ఆలూరు నియోజకవర్గంలో కొన్ని వేల హెక్టార్ల సాగుకు సాగు,తాగునీరు అందుతుందన్నారు. దీంతో రైతాంగం పంటలను పండించుకుని జీవనోపాధి పొందుతారన్నారు. ఆలూరు నియోజకవర్గంలో రోడ్లు,డ్రైనేజీ,తాగునీటి సమస్య అధికంగా ఉందని నియోజకవర్గ అభివృద్ధిపై వివక్ష లేకుండా ఆలూరు నియోజకవర్గానికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే విరుపాక్షి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును కోరుతున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన వందరోజుల్లో సిఎం చంద్రబాబు అవ్వ,తాతలకు పెన్షన్ పథకం పెంచారని అది కూడా చంద్రబాబు నెలనెలా పెన్షన్లు పంపిణీ ముఖ్యమంత్రి హోదాలో పంపిణీ చేస్తూ నేను తప్ప ఎవరు ఇవ్వడం లేదు అన్నట్లు ఫోటోకు ఫోజు తప్ప ఏమి లేదు అన్నచందంగా ముఖ్యమంత్రి తీరు ఉందని ఎమ్మెల్యే ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు సూపర్‌సిక్స్ పథకాలు అమలు చేయాలని కూడా ముఖ్యమంత్రిని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. చంద్రబాబును నమ్మి అమ్మఒడికి బదులుగా తల్లికి వందనం వస్తుందని అక్కలు,అమ్మలు పిల్లలను ప్రైవేటు స్కూళ్లలో చదివిస్తుంటే తల్లికి వందనం డబ్బులు ఎప్పుడు పడతాయని గగ్గోలు పెడుతున్నట్లు గుర్తు చేశారు. వెంటనే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం,గ్యాస్ సిలిండర్లు ఎప్పుడు అందచేస్తారని ప్రశ్నించారు. ప్రజా సమస్యలపై,గ్రామాల అభివృద్ధిపై దృష్టి పెట్టాలని కోరారు. అధిక వర్షాలతో అక్కడక్కడ రైతులు సాగు చేసుకున్న పంటపొలాలు దెబ్బతిని నష్టపోయారన్నారు. నష్టపోయిన రైతులకు ఆర్థిక సహాయం చేయాలని ముఖ్యమంత్రిని కోరారు. పత్తికొండ రెవెన్యూ డివిజన్ పరిధిలో ఎక్కువ శాతం టమోటా పంటను రైతులు సాగు చేసుకుంటున్నారని కొన్ని సందర్బాల్లో పంటదిగుబడి వచ్చినప్పుడు గిట్టుబాటు ధర ఉండదని కావున ప్రభుత్వం టమోటా జ్యూస్ ఫ్యాక్టరీ ఆస్పరిలో ఏర్పాటుపై రేపు బహిరంగ సభలో స్పష్టమైన హామీ ఇవ్వాలని కోరారు. ఆలూరు ఎమ్మెల్యేగా ప్రజా సమస్యలపై ఆలూరు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని ఆలూరు అభివృద్ధికి సంబంధించిన నిధులు విడుదల చేస్తారని పత్రికాపరంగా కోరుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో వైసిపి నియజకవర్గ మండల సీనియర్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# సోలార్ పనులపై గ్రామంలో రాత్రి కీలక సమావేశం



**మిడుతూరు, సెప్టెంబర్30, ప్రభాతవార్త;**
మండలంలోని పైపాలెం గ్రామంలో సోలార్ పనులపై ఆదివారం రాత్రి గ్రామపెద్దలు, ప్రజల ఆధ్వర్యంలో కీలక సమావేశం జరిగింది. గ్రామ సమీపంలో ఇటీవల సోలార్ విద్యుత్ ప్లాంట్ కోసం పనులు మొదలయ్యాయి. కాగా గ్రామస్తులకు సమాచారం ఇవ్వకుండా గట్టు ప్రాంతంలో పనులు మొదలు పెట్టడంపై గ్రామస్తులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఇందులో భాగంగా గ్రామంలో రాత్రి సమావేశం నిర్వహిస్తూ గ్రామ అభివృద్ధి కోసం గ్రామ ప్రజల శ్రేయస్సు కోసం రాజకీయ పార్టీలను పక్కకు పెట్టి, గ్రామస్తులంతా రాజకీయలకు అతీతంగా ఏక నిర్ణయంతో ముందుకు సాగాలని చర్చించారు. అదేవిధంగా మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, నంద్యాల పార్లమెంట్ టీడీపీ ఇన్‌చార్జి మాండ్ర శివానందరెడ్డిల వద్దకు వెళ్లి సోలార్ సమస్యను వారి దృష్టికి తీసుకెళ్లాలని నిర్ణయం తీసుకున్నారు. ముఖ్యంగా గ్రామస్తులకు సమాచారం ఇవ్వకుండా ఇలాంటి భారీ ప్రాజెక్టులు చేపట్టడం పద్ధతికాదని, గట్టు ప్రాంతంలో సోలార్ నిర్మాణం చేపటట్డం వల్ల తామెంత నష్టపోయేది సోలార్ కంపెనీ వారు గుర్తించాలన్నారు. ఏదేమైనా రాజకీయాలకు అతీతంగా నాయకులను కలిసి గ్రామ అభివృద్ధికి సహకరించాలని కోరనున్నట్లు సంతకాలసేకరణ చేసి వినతి పత్రం ఇవ్వనున్నట్లు గ్రామసభలో కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు దొరస్వామి, నాగేశ్వర్‌రెడ్డి, మల్లెం రామలింగేశ్వరరెడ్డి, మల్లెం జగన్‌మోహన్‌రెడ్డి, ఎర్రబోలు జయరామిరెడ్డి, సర్పంచ్ రామచంద్రుడు, నాగేశ్వరరావు, బండారు సోమన్న, బండారు శివమూర్తి, కురువ రంగస్వామి, రామచంద్రారెడ్డి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ పాఠశాలలో దసరా వేడుకలు



**కర్నూలు విద్య, సెప్టెంబర్ 30, ప్రభాతవార్తః**
నవరాత్రుల్లో భాగంగా స్థానిక మాధవనగర్‌లోని నారాయణ పాఠశాలలో సోమవారం ప్రిన్సిపాల్ మహమ్మద్‌అల్తాఫ్ ఆధ్వర్యంలో ముందస్తు దసరా సంబరాలు ఘనంగా నిర్వహించారు. స్కూల్ ఏజిఎం అన్వర్ బాషా అదేశాల మేరకు జరిగిన వేడుకల్లో ప్రిన్సిపాల్ పాల్గొని నవరాత్రుల ప్రాముఖ్యతను వివరించారు. దసరా ముఖ్యమైన పండుగ కాగా ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నుండి ఆశ్వయుజ శుద్ధ నవమి వరకు తొమ్మిదిరోజులు దేవి నవరాత్రులు పదవరోజు విజయదశమి కలిసి దసరా వేడుకలు జరుపుకుంటారని అన్నారు. వివిధ రకాల ప్రతిమలను ప్రతిష్టించి దుర్గామాతకు ప్రత్యేకంగా పూజలు చేయడం విశేషమన్నారు. చిన్నారులు తొమ్మిదిరకాల అమ్మవారి వేషధారణ అందరిని ఆకట్టుకున్నాయి. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో ఏ డి వెంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సిపాల్స్ నాగేశ్వరీ రాధ పాల్గొన్నారు.

## స్వామి వారిని తాకిన తొలి సూర్యకిరణాలు



**బనగానపల్లె, సెప్టెంబర్30, ప్రభాతవార్త:**
బనగానపల్లె మండలంలోని పలుకూరు గ్రామంలో శ్రీ రామేశ్వరస్వామి దేవస్థానం నందు తొలి లేత కిరణాలు గర్భగుడిలో ఉన్న స్వామి వారిని తాకాయని గ్రామ భక్తులు పూజలు నిర్వహించారు. పలుకూరు గ్రామ ప్రజల వివరాల మేరకు ప్రతి సంవత్సరం బాద్రపద మాసం పౌర్ణమి పోయిన తరువాత మాసశివరాత్రుల్లో సూర్యకిరణాలు ప్రాతకాలమున ఉదయం 7.10గంటలకు గర్భగుడిలో ఉన్న స్వామి వారికి తొలి లేత కిరణాలు తాకుతాయని ఇక్కడి ప్రజలు తెలుపుతున్నారు. సోమవారం కావడంతో మహాపుణ్యమని భక్తులందరూ దర్శనం చేసుకున్నారు. పలుకూరు గ్రామం నుండే కాకుండా చుట్టు పక్కల గ్రామాల ప్రజలు కూడా స్వామి వారికి పూజలు నిర్వహించారు.

## యాగంటి శ్రీ ఉమా మహేశ్వరస్వామి అమ్మవార్లకు పల్లకిసేవ

**బనగానపల్లె, సెప్టెంబర్30, ప్రభాతవార్త:**
బనగానపల్లె మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి అమ్మవార్లకు సోమవారం సందర్భంగా ఆలయ ప్రాంగణంలో శాస్రోక్తంగా మరియు వైభవోపేతంగా పల్లకి మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ మేరకు ప్రదోషకాల ప్రత్యేక పూజల అనంతరం స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను అందంగా అలంకరించి పల్లకి నందు కూర్చుండజేసి, నందిమండపంలో వేంచేపుచేసి ప్రత్యేక పూజల అనంతరం ఆలయ ప్రాంగణంలో పల్లకి మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పల్లకి సేవ అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలను భక్తులకు అర్చకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి డిఆర్‌కెవి ప్రసాద్, పాతపాడు సర్పంచ్ బెడదల మహేశ్వరరెడ్డి, ఆలయ అర్చకులు మహేష్ శర్మ, సత్యనారాయణ శర్మ, లోకనాథ్ శర్మ, చిన్న, దేవుడు, రాఘవేంద్ర శర్మ, ప్రవీణ్ శర్మ, ఆలయ సిబ్బంది రమేష్, ప్రసాద్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# సూపర్‌సిక్స్ పథకాలను అటకెక్కించిన చంద్రబాబు - మాజీ మంత్రి శైలజనాథ్



**కర్నూలు కలెక్టరేట్, సెప్టెంబర్30, ప్రభాతవార్త:**
ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను విస్మరించారని ముఖ్యంగా సూపర్‌సిక్స్ పథకాల అమలును ముటకట్టి అటకెక్కించారని ప్రజల్లో వ్యతిరేకతను గమనించి తిరుమల లడ్డూ ప్రసాదంతో పక్కదోవ పట్టిస్తున్నారని మాజీ మంత్రి శైలజనాథ్ విమర్శించారు. సోమవారం కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో లేదని ఎన్డీయే కూటమి అధికారంలో ఉందని ఎమ్మెల్యేలు, ఎంపిలు వందరోజుల పాలన పై ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలుచేయలేకపోయినందున ప్రజల్లోకి వెళ్లలేకపోతున్నారని ఉచిత బస్సు, సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు తదితర సూపర్‌సిక్స్ పథకాలను తుంగలో తొక్కారని విద్య, వైద్యంను పూర్తిగా విస్మరించారని ప్రజలకు ఎటువంటి అభివృద్ధి పథకాలు అందజేయకుండా తప్పుదోవ పట్టిస్తున్నారని గత ప్రభుత్వంలో 18 మెడికల్ కాలేజిలు తెచ్చిందని వాటిలో మౌలిక సదుపాయాలు సరిగాలేవని వాటిని ప్రైవేట్‌పరం చేయడం హాస్యస్పదంగా ఉందని ప్రైవేట్‌పరం చేస్తే 50శాతం సీట్లు మెనేజ్‌మెంట్ కోటాకు చెందుతాయని మేనేజ్‌మెంట్ కోటాలో బడుగు, బలహీన వర్గాలకు మరియు రిజర్వేషన్లు ఉన్నవారికి వర్తించవని తెలిపారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మురళీకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో పాలన గాడితప్పిందని ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి మూలింటి మారెప్ప, మాజీ ఎమ్మెల్సీ ఎం.సుధాకర్‌బాబు, సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జిలానీ బాషా, మాజీ డీసీసీ అధ్యక్షులు కె.బాబురావు, అనంతరత్నం, లాజరస్ మరియు ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థుల ఉపన్యాసాలు అందరికి స్ఫూర్తి కావాలి

**నంద్యాల, సెప్టెంబరు 30,ప్రభాతవార్తప్రతినిధి**
స్వర్ణాంధ్రా 2047 విజన్ డ్యాకుమెంటు పాఠశాల విద్యార్థుల ఉపన్యాస బావాలు అందరికి స్ఫూర్తిదాయకము కావాలని జిల్లా కలెక్టరు రాజకుమారి సూచించారు. సోమవారము కలెక్టరేట్‌ని సెంటనరీ హాల్లో ప్రజా సమస్యల పరిస్కార వేదికలో బాగంగా స్వర్ణాంధ్రా 2047 క్విజ్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు కలెక్టరు జేసి జ్ఞాపికలు అంద చేశారు.ఈ సందర్బముగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ అదేశాల మేరకు స్వర్ణాంధ్ర 2047 క్విజ్ దార్శనిక పత్ర రూపకల్పనపై వకృత్వ పోటీలను నిర్వహించామన్నారు. ప్రధమ ద్వితీయ, స్థానాల్లో వకృత్వ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు స్వర్ణాంధ్రా 2047 డాక్యుమెంటుపై వ్యక్త పరచిన ఉపన్యాస బావాలు అందరికి స్ఫూర్తిదాయకం కావాలని కలెక్టరు తెలిపారు. ప్రణాళికలో వివిద అబివృద్ధి అంశాలను జోడిస్తూ ప్రసంగించిన తీరు అందరినీ అకట్టుకుందన్నారు. పోటీల్లో పాల్గొని ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాల్లో గెలుపొందిన పాఠశాల విద్యార్థులకు ప్రశంసా పత్రాలతో పాటు జ్ఞాపికలు అందజేశారు.

## తుంగభద్ర జలాశయానికి కొనసాగుతున్న వరద



**హాలహర్వి, సెప్టెంబర్30, ప్రభాతవార్త;** కర్నులు జిల్లా పశ్చిమ ప్రాంతాలకు తాగునీరు, సాగునీరు అందించే తుంగభద్ర జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతోంది. ఎగువ ప్రాంతంలో కురుస్తున్న వర్షాలకు జలాశయానికి నీటి ప్రవాహం పెరిగిందని డ్యాం అధికారులు తెలిపారు. శనివారం జలాశయానికి 22,348 క్యూసెక్కుల నీరు చేరిందని తెలిపారు. ప్రస్తుతం జలాశయంలో 101.69 టీఎంసీల నీరు నిల్వ ఉందని డ్యాం అధికారులు వెల్లడించారు. జలాశయం నుంచి వివిధ కాలువలకు 13,656 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నట్లు చెప్పారు.

# 40 మందిని కరిచిన పిచ్చికుక్క

**: నగరంలోని గడ్డ వీధి, వన్ టౌన్ ప్రాంతాల్లో పిచ్చికుక్క పరుగులు**
**: పెద్ద ఆసుపత్రిలో చేరిన 40 మంది చిన్నారులు**
**: బాధితులను పరామర్శించిన మంత్రి భరత్, కలెక్టర్, కమిషనర్**





**కర్నూలు, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త :**
కర్నూలు నగరంలోని వన్ టౌన్ ప్రాంతంలో ఓ పిచ్చికుక్క ఇష్టారాజ్యంగా పరుగులు తీసింది. కనపడిన ప్రతి ఒక్కరిని కరిచింది. సోమవారం సాయంత్రం ఐదు గంటల నుండి 10 గంటల వరకు పిచ్చికుక్కను తరుముతున్నారు.. పట్టుకోలేకపోతున్నారు... అది వెంటబడి కరుస్తూనే ఉంది.. చివరకు 40 మంది చిన్నారులు పెద్ద ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం చేరారు. ఈ విషయంపై స్పందించిన మంత్రి టీజీ భరత్ అధికారులను వెంటనే అప్రమత్తం చేశారు. జిల్లా కలెక్టర్ రంజిత్ భాష, మున్సిపల్ కమిషనర్ రవీంద్ర లతో కలిసి మంత్రి భరత్ కర్నూలు జనరల్ హాస్పిటల్ లో బాధితులను పరామర్శించారు. వైద్యులను అడిగి పరిస్థితి తెలుసుకున్నారు. మెరుగైన చికిత్స అందించాలని మంత్రి సూచించారు. అదేవిధంగా ఆ ప్రాంతంలో పిచ్చి కుక్కలు పట్టుకునేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని మునిసిపల్ అధికారులకు సూచించారు. కాగా పిచ్చికుక్క చిన్నారులను కలవడంపై మంత్రి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు ఇలాంటి విషయాల పట్ల అధికారులు వెంటనే స్పందించాలని ఆయన సూచించారు. కర్నూలు వన్ టౌన్ ప్రాంతంలోని గడ్డా వీధి బేకార్ కట్ట ప్రాంతంలో ఓ కుక్క కు పిచ్చి పట్టింది. ఆ ఆ విషయం తెలియని స్థానికులు యధా ప్రకారం రోడ్లపై తిరుగుతుండటంతో కుక్క ఇష్టానుసారంగా కరిచింది. ముఖ్యంగా చిన్నపిల్లలను ఎక్కువ సంఖ్యలో కరిసింది. విషయం తెలుసుకున్న స్థానిక యువకులు, మున్సిపల్ అధికారులు కుక్కను పట్టుకునేందుకు నానా ప్రయత్నాలు చేశారు. అయినా ఫలితం లేకపోయింది. ప్రస్తుతానికి కుక్క ను పట్టుకునే పనిలో మున్సిపల్ అధికారులు ఉన్నారు. ప్రజలు మాత్రం భయంతో ఇంట్లో నుంచి బయటకు రాకుండా బిక్కుబిక్కుమంటు గడుపుతున్నారు.

## మూగజీవల ఆవేదన.. పట్టేది ఎవరికి..?

**: సార్ అందరికి న్యాయం చేస్తారు మాకు చేయండి**
**: మా యజమానులు మమ్మల్ని రోడ్లపై వదలివేశారు**
**: మీరు పట్టించుకోక పోతే మాంసం ముద్దాలుగా మారుతాం**
**: గోమాత సంరక్షణకు తరలించే విదంగా సార్ చర్యలు తీసుకోండి**
**: మాకు విశ్రాంతి తీసుకునేందుకు స్థలం లేక ప్రతిరోజు పోలీసు స్టేషన్ ముందరనే ఉంటున్నాం**



**ఆత్మకూరు,సెప్టెంబర్30,ప్రభాతవార్త:**
సార్ ప్రతి రోజు మేము మీ స్టేషన్ ముందరనే రోడ్డు పక్కన వేచి చూస్తునే ఉన్నాము. మా యజమానులు మమ్మలన్నను రోడ్లపై వదలివేశారు అంటూ మూగ జీవలు చెప్పలేని రోదనతో అర్తిస్తున్నాయి. కనీసం మీరైన మాకు సంరక్షణ చేసి గోమాత సంరక్షణ కార్యాలయానికి తరలించాలని వేడుకుంటున్నాము. మా గోడు పట్టేది ఎవరికి అంటూ మూగ జీవలైన ఆవుల మందలపై ప్రత్యేక కథనం.. రోడ్లపై విచ్చల విడిగా ఆవుల మందలు దర్శనం ఇవ్వడంతో వాహనదారులకు ప్రజలకు ఇబ్బంది కరంగాఉంటూ మరో వైపు మూగ జీవలైన ఆవుల మందలపై వాహనలు ఎక్కించుకోని వెళ్తూన్నారు. యమాజనులు పట్టిపట్టన్నట్లు రోడ్లపై వదిలిపెట్టడం జరిగింది. ఆత్మకూరు పట్టణంలో నెలల తరబడి ఆవుల మందలు రోడ్లమీద దర్శనం ఇస్తున్నాయి. వీటిని సంరక్షణ చేయాల్సిన యాజమానులు పట్టిపట్టన్నట్లు వ్యవహరిస్తున్నారు. పగలంత రోడ్లపై తిరిగి సాయంకాలం గౌడ్‌సెంటర , పోలీసు స్టేషన్, ఆర్‌టిసి సమీపంలోని జాతీయ రహదారి, పాత ఆంధ్రబ్యాంకు సమీపంలో పలు చోట్ల నోరులేని మూగజీవలైన మేము విశ్రాంతి తీసుకోవాల్సి వస్తుంది. మా యజమానుల దగ్గరకు వెళ్లితే మాంసం ముద్దాలుగా మారి పోతున్నాము. లేకపోతే వాహనాలు మాపై వెళ్లి అక్కడిక్కడే మృతి చెందుతున్నాము. మాగోడు పట్టేది ఎవరికి మూగజీవాల రోదన ఆలకించేవారు లేరు. నెలల తరబడి మేము రోడ్లపై ఎలా జీవించాలి తిండి, తిప్పలు లేక ప్లాస్టిక్ కవర్లు, చెత్తకాగితాలు, చెత్తకుండిలలో ఉండే వ్యవర్థ పదార్థాలు తింటు జీవిస్తున్నాము. సార్ ఇప్పటికైన మీరు మాకు న్యాయం చేయాలంటే గోమాత శాలకు తరలించి మా ప్రాణాలు కాపాడడండి అంటూ మూగజీవాలు ప్రతిరోజు పోలీసు స్టేషన్ ముందుకు వేడుకుంటున్నాయి. శాంతి భద్రతాలపై విఘాతం కలిగిస్తే చర్యలు తీసుకుంటామని ప్రజలకు చెబుతున్న పోలీసు సార్‌ల పనితీరు బాగనే ఉంటుంది. మూగజీవలైన మాకు రోడ్లపై వర్షానికి నానుతూ ఎండకు ఎడుతూ ఎన్ని సంవత్సరాలుగా రోడ్డుమీద బ్రతకాలని మాటలు రాని మూగజీవాలపై ఇప్పటికైన మాకు సంరక్షణ కల్పించాల్సిన బాధ్యత సార్ మీపైనే ఉందంటూ మూగ జీవల ఆవేదనతో రోదిస్తున్నాయి.



## నిర్ణిత గడువులోగా పరిష్కరించాలి



**కర్నూలు మున్సిపల్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్తః**
ప్రజాసమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే ఫిర్యాదులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని నగర పాలక కమిషనర్ ఎస్ రవీంద్రబాబు సంబంధిత అధికారులను అదేశించారు. సోమవారం నగర పాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కారవేదిక కార్యక్రమానికి 24 అర్జీలు వచ్చాయి. వాటన్నింటిని త్వరితగతిన గడువులోపు పరిష్కరించాలని కమిషనర్ అధికారులను అదేశించారు. ప్రజాసమస్యల పరిష్కారవేదికలో వచ్చిన కొన్ని అర్జీలు టిడ్కో గృహాల నందు అనర్హులు కాబడి తాము చెల్లించిన డిడి నగదు రిఫండ్ చేయాలని పలువురు అర్జీలు ఇచ్చారు. నెహ్రు ఆటోనగర్ నందు మురుగుకాల్వలు నిర్మించాలని స్థానిక కాలని అసోసియేషన్ నాయకులు నిజామొద్దిన్, కరుణాకర్ బాబు తదితరులు కోరారు. మారుతినగర్ నందు పెద్ద వంకపై కల్వర్టులు, రహదారులు డ్రైనేజి కాల్వలు నిరి ్మంచాలని స్థానికులు రాధకృష్ణ రామాచారి, సత్తెయ్య, వెంకటేశ్వర్లు, మద్దిలేటి తదితరులు కోరారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ, ఆరోగ్యధికారి డా.విశ్వేశ్వర్‌రెడ్డి, మేనేజరు ఎన్ చిన్నరాముడు, ఎస్ఈ జి రాజశేఖర్, ఆర్ఓ జునైద్, సిటి ప్లానర్ ప్రదీప్‌కుమార్, ఎంఈ సత్యనారాయణ, టిపిఆర్ఓ వెంకటలక్ష్మీ, టీడ్కో అధికారి పెంచలయ్య, డిపిఓ ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ సి.ఐ.గా రామాంజనేయులు



**నందికొట్కూరు, సెప్టెంబర్ 30,ప్రభాతవార్త:**
నందికొట్కూరు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ ఇన్స్‌పెక్టర్‌గా ఎస్.రామాంజనేయులు సోమవారం పదవి భాధ్యతలు చేపట్టారు. కోడుమూరులో పనిచేస్తున్న సి.ఐ. సాధారణ బదిలో భాగంంగా ఇక్కడికి బదిలిపై వచ్చారు. గతంలో ఇక్కడ పనిచేస్తున్న సి.ఐ. సీతారామిరెడ్డి బద్వేలుకు బదిలి అయ్యారు.

## పురాతన వినాయకుని రాతి విగ్రహం లభ్యం

**- పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే**

**నందికొట్కూరు,సెప్టెంబర్ 30,ప్రభాతవార్త:**
పట్టణ సమీపంలోని జమ్మిచెట్టు వద్ద శ్రీఆంజినేయస్వామి భూమిలో పురాతనమైన వినాయక విగ్రహం లభ్యమైంది. సోమవారం దసరా పండుగ సంధర్భంగా భక్తులు జమ్మిచెట్టు వద్ద ప్రదక్షణ మరియు పూజలు నిర్వహించేందుకు రావడం ఆనవాయితి. ముందస్తుగా ఉత్సవ కమిటీ నిర్వాహకులు జమ్మిచెట్టు సీమెంట్‌తో ప్లాట్‌ఫాం ఏర్పాటు చేసేందుకు తవ్వుతుండాగా వినాయక విగ్రహం బయటపడింది. స్తానిక ప్రజలు విగ్రహాన్ని చూచేందుకు తరలివచ్చారు. ఈ విషయం తెలియడంతో నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్తా జయసూర్య విగ్రహాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. దసరా రోజు జమ్మికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మొల్లా రబ్బాని, కౌన్సిలర్ బాస్కర్‌రెడ్డి, కమిటీ నిర్వాహకులు అలువాల బాలయ్య, దేశెట్టి శ్రీనువాసులు, భానుప్రకాష్‌రెడ్డి, బి.శ్రీధర్, మల్లికార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే గిత్తా జయసూర్య సుడిగాలి పర్యటన



**నందికొట్కూరుటౌన్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త :**
నందికొట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్తా జయసూర్య సోమవారం నియోజకవర్గ కేంద్రంలో సుడిగాలి పర్యటన చేశారు. ముందుగా దసరా పండుగ సందర్భంగా అత్మకూరు రహదారిలో ఉన్న జమ్మి చెట్టు దగ్గర జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. ఈ ఏర్పాట్ల సందర్భంగా బయటపడిన వినాయక విగ్రహాన్ని పరిశీలించి దర్శించుకున్నారు. అనంతరం పట్టణంలోని బాలుర హైస్కూల్‌లో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలను ప్రారంభించి క్రీడాకారుల్లో ఉత్సాహం నింపేలా ప్రసంగించారు. అక్కడి నుంచి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చేరుకుని అక్కడ నిర్వహించిన జాబ్‌మేళాలో పాల్గొన్నారు. ప్రభుత్వ అదేశాల మేరకు నిర్వహించిన జాబ్‌మేళాను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. యువత వారికి ఉన్న విద్యార్హతను బట్టి అవకాశం వచ్చిన ఉద్యోగాల్లో చేరి నైపుణ్యం పెంచుకుని వారి చేసే వృత్తిలో మరింత మంచి ఉద్యోగం పొందాలన్నారు. నేడు ఉన్న పోటీ రంగంలో ఉద్యోగం సాధించాలంటే సర్టిఫికెట్లు ఒక్కటే ప్రామాణికం కాదని, కంప్యూటర్ రంగంపై దృష్టి సారిస్తే మంచి ఉద్యోగాలు పొందే అవకాశం లేకపోలేదన్నారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ వైస్ చైర్మన్ రబ్బాని, కౌన్సిలర్‌లు జాకీర్‌బాష, భాస్కరరెడ్డి, అశోక్, శ్రీ నవనంది హైస్కూల్ కరస్పాండెంట్ బత్తుల శ్రీధర్, తెదేపా నాయకులు రజనీకుమార్ రెడ్డి, అర్జ్ శ్రీను, మందడి రవీంద్రారెడ్డి, మల్లికార్జునరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.